పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 68 | మంగళవారం 9-6-2026 | పేజీలు 12 | వెల 5/-

# కేంద్రాన్ని ఒప్పిస్తే..

## రేవంత్‌రెడ్డికి పేరొస్తుందని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నడు

**నేను మోదీని, మంత్రులను కలిసి వచ్చిన 3 రోజులకే కిషన్‌రెడ్డి వెళ్లి ఏమీ చేయొద్దని వాళ్లకు చెబుతున్నడు**

**కిషన్‌రెడ్డి నువ్వెంత లడాయి కోతివో ప్రజలకు తెలుసు**

**తెలంగాణ ప్రగతికి అడ్డుపడినోడికి పుట్టగతులుండవ్**

**8 మందిని గెలిపిస్తే ప్రాజెక్టులు తెచ్చే బాధ్యత లేదా?**

**రాష్ట్రానికి మీరేం తెచ్చిరో అసెంబ్లీలో చర్చిద్దామా?**

**బీజేపీ నేతలపై భగ్గుమన్న సీఎం రేవంత్‌రెడ్డి**

**నగరంలో లక్ష ఎల్ఐజీ, ఎంఐజీ ఇళ్లు కట్టిస్తా**


**రెండేళ్లు జెండాలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం**

**మియాపూర్ శంకుస్థాపనల్లో సీఎం వ్యాఖ్యలు**

**తుమ్మిడిహెట్టిపై చర్చిద్దాం.. 148 మీ. ఎత్తు చాలదు**

**మీ రాష్ట్రంలో మునిగేది స్వల్పమే.. సహకరించండి**

**మహారాష్ట్ర సీఎంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ**



**హైదరాబాద్ సిటీ, జూన్ 8 మీడియా టుడే**

"ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేద్దాం. చివరి ఆర్నెల్లు రాజకీయాలు మాట్లాడుకుందాం. ఈ రెండేళ్లు రాజకీయాలకు, జెండాలకు అతీతంగా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరిద్దాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. ఈ రెండేళ్లు రోజుకు 18 గంటలు కష్టపడతానని చెప్పారు. సోమవారం ఆయన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణానికి పునాదిరాయి వేశారు. బాచుపల్లి ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "కిషన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావులకు ఒక్కటే విజ్ఞప్తి. చేతనైతే సహకరించండి. మీ అనుభవంతో సూచన చేయండి. మీ అహకారంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోకండి. మీ చీకటి ఒప్పందాలు.. మీ గూడుపుఠాణిని తెలంగాణ యువత గమనిస్తున్నారు. నేను ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసినా, వేరే ఏ మంత్రిని కలిసినా మూడు రోజుల తేడాతో కిషన్‌రెడ్డి కలుస్తారు. నాతో కలిసి రమ్మంటే మాత్రం రాడు. నేను మంత్రులతో కూర్చొని ఒప్పించి మెప్పించి ఒక దారిలోకి పట్టుకొస్తే కాచిన పాలల్లో ఉప్పు వేసిన్నట్లుగా పోయి చెబుతాడు. నువ్విచ్చినవంటే రేవంత్‌రెడ్డికి పేరొస్తది. మళ్ళీ వాళ్ల ప్రభుత్వమే వస్తది. నువ్వు చేయకు అని కిషన్‌రెడ్డి కాళ్లలో కట్టె పెడుతున్నడు. ఇట్లాంటి బుద్దులు మానుకొండి కిషన్‌రెడ్డీ. తెలంగాణ అభివృద్ధికి అడ్డం పడ్డోనికి పుట్టగతులు లేకుండా ప్రజలు తీర్పునిస్తారు. మీరు ఒక్కరూ కూడా బతికి బట్టకట్టి ఢిల్లీకి పోరు" అని హెచ్చరించారు. తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను ఇస్తే మోదీ ప్రధాని అయ్యారని, మోడీని అడిగి మెట్రోను తెచ్చే తెలివితేటలు లేవా? అని రేవంత్ ప్రశ్నించారు. 'రీజినల్ రింగ్ రోడ్డుకు నిధులు అడగాల్సిన అవసరం లేదా.? గోదావరి, సింగూరు జలాలు హైదరాబాద్‌కు తేవాల్సిన అవసరం లేదా? మూసీ ప్రక్షాళనకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకురమ్మంటే చేతకాదు. పొంకనాల పోసిగానికి మూడు ఎడ్లుంటే ముప్పై ఆరు దొడ్లున్నాయని.

అయ్యా కిషన్‌రెడ్డి, నువ్వు ఎంత మొనగాడివో.. ఎంత లడాయి కోతివో తెలంగాణవాళ్లకు తెలుసు. తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర సీఎంతో చర్చించడానికి అడ్డుపడుతున్నది నువ్వు కాదా? గోదావరి జలాలు 20 టీఎంసీలు నగరానికి తెచ్చే పనులకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నది నువ్వు కాదా?" అని నిలదీశారు. "మోడీ సబర్మతి రివర్ ఫ్రంట్ కట్టుకుంటే అబ్బా ఆహా ఓహో అంటావ్. మనకున్న మూసీని ప్రక్షాళన చేసుకోవద్దా?" అని ప్రశ్నించారు. గుజరాత్‌కు గులాంలుగా ఎందుకు పని చేస్తున్నారని బీజేపీ ఎంపీలను ప్రశ్నించారు. "గుజరాత్ అభివృద్ధి మోదీ బాధ్యత అయితే తెలంగాణ అభివృద్ధి బాధ్యత కిషన్‌రెడ్డి, ఈటెల రాజేందర్, విశ్వేశ్వరరెడ్డి, రఘునందన్‌లకు లేదా? ఇక్కడి ప్రజలు మీకు ఓటేయ్యలేదా? మీరు కేంద్ర ప్రభుత్వంలో లేరా?" అని అడిగారు. రెండేళ్లలో రాష్ట్రం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎంపీలు ఏం చేశారో శాసనసభలో చర్చిద్దామని పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు తప్పించుకోవాలని చూస్తే పొగబెట్టి ఎలుకను బయటకు ఎలా తీసుకురావాలో తమ కార్యకర్తలకు తెలుసని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో చిన్న వార్డు మెంబర్ గెలిపించుకోవాలన్నా మోదీ మొహం చూపించి ఓట్లు అడిగే దయనీయ పరిస్థితి బీజేపీ నేతలదని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ జనాభా ఏటా మూడు శాతం చొప్పున వేగంగా పెరుగుతోందని ముఖ్యమంత్రి చెప్పారు. ఒకప్పుడు నగరంలోనే కార్పొరేషన్, మున్సిపాలిటీ, పంచాయితీ మూడు రకాల పాలనలు ఉండేవని, సమస్య వస్తే ఎవర్ని అడగాలో అర్థం కాని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. నిపుణుల సూచన మేరకే ఈ సమస్యను పరిష్కరించేందుకు ఓఆర్ఆర్ లోపల మూడు కార్పొరేషన్లు చేశామని చెప్పారు. అమెరికాలో సిలికాన్ వ్యాలీకి ఎంత పేరుందో సైబరాబాద్‌కు అంతే పేరు వస్తుందన్నారు. రాష్ట్రం ఐటీ ఎగుమతుల్లో 60 శాతం సైబరాబాద్ పరిధిలో ఉందని, దేశంలో 16.77 శాతం ఉందని చెప్పారు. రాజధాని నగరంలో లక్ష ఎల్ఐజీ, ఎంఐజీ ఇళ్లు కట్టి అల్పఆదాయ వర్గాలకు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. పేదలకు ఇళ్లు ఏ ప్రాంతంలో ఉంటే అక్కడే ఇళ్లు కట్టించడానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే వంద ఎకరాల్లో గాజులరామారంలో అంతర్జాతీయ బస్ టెర్మినల్ నిర్మిస్తామని చెప్పారు. మెట్రోను రాయదుర్గం నుంచి నియో పోలీసు వరకు విస్తరిస్తామని ప్రకటించారు. ఎకరం 200 కోట్లు పలికేచోట అందుకు అనుగుణమైన సౌకర్యాలు కల్పించే బాధ్యత తమకు ఉందని చెప్పారు. ఢిల్లీ, ముంబాయి, చెన్నై, కలకత్తా, బెంగుళూర్, హైదరాబాద్‌లే దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధాని నుంచి చీఫ్ జస్టిస్ వరకు ప్రముఖులుండే ఢిల్లీలో కాలుష్యాన్ని నియంత్రించలేక పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్లమెంట్, ప్రధాని ఆఫీసు బంద్ పెట్టే పరిస్థితి దాపురించిందని తెలిపారు. ముంబాయిలో వర్షాలు వస్తే పది అడుగుల ఎత్తున నీళ్లు నిలబడే పరిస్థితి వచ్చిందని, బెంగుళూర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులతో పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌కు వస్తున్నాయని తెలిపారు. చెన్నైలో వర్షాలు వస్తే అపార్ట్‌మెంట్స్, ప్రభుత్వ కార్యాలయాలు నీళ్లలో నిండిపోయి పది రోజులు స్తంభించిందన్నారు. కోల్‌కతాలో బయటకు వస్తే ప్రాణాలతో తిరిగి వస్తామా? అనే పరిస్థితి ఉందని చెప్పారు. ఆయా నగరాల్లో సమస్యను తీవ్రతను అర్థం చేసుకొని, ప్రపంచ స్థాయి నిపుణులతో ఎక్స్‌పర్ట్ కమిటీ చేసి, తెలంగాణ రైజింగ్ 2045 పాలసీ రూపొందించామని వివరించారు.

# ఇరాన్- ఇజ్రాయెల్ క్షిపణుల వర్షం

**పరస్పరం దాడులు చేసుకున్న ఇరు దేశాలు**

**లెబనాన్‌పై దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు**

**ప్రతిగా మషెహర్ పెట్రోకెమికల్ ప్లాంట్‌పై ఇజ్రాయెల్ దాడి**

**ఇరాన్ 30 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది: ఇజ్రాయెల్**

**వెంటనే ఆపండి: ట్రంప్.. దాడులను ఖండించిన భారత్**

**ఇరాన్‌ను వీడాలని భారతీయులకు పిలుపు**



**వాషింగ్టన్, జూన్ 8: మీడియా టుడే**

పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇరాన్-ఇజ్రాయెల్ పరస్పరం భీకర దాడులు చేసుకున్నాయి. లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ఇరాన్ ఆదివారం రాత్రి ఆ దేశంపై క్షిపణులతో విరుచుకుపడింది. ఇజ్రాయెల్ కూడా ప్రతిదాడులు చేసింది. దీంతో పర్షియన్ గల్ఫ్‌లో మళ్లీ యుద్ధ భయాలు నెలకొన్నాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పట్టించుకోకుండా బీరుట్‌లోని ఇరాన్ అనుకూల హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. దాడులు ఆపాలని ఇరాన్ పదేపదే హెచ్చరించినా పట్టించుకోకపోవటంతో ఆదివారం రాత్రి ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడులు చేసింది. తమపై ఇరాన్ దాదాపు 30 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) ప్రకటించింది. తమ గగన రక్షణ వ్యవస్థ వాటిని కూల్చేసిందని సోమవారం వెల్లడించింది. హెజ్బొల్లా కూడా రెండు క్షిపణులు ప్రయోగించిందని తెలిపింది. ఇరాన్‌కు కీలకమైన మషెహర్ పెట్రోకెమికల్ ప్లాంట్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు ప్రయోగించింది. దీంతో ఆ ప్లాంటు పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. ఈ దాడుల్లో ప్రాణనష్టంపై ఇరు దేశాలు ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఏప్రిల్ రెండోవారంలో ఇరాన్-అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత ఇరాన్-ఇజ్రాయెల్ ఈస్థాయిలో దాడులు చేసుకోవటం ఇదే మొదటిసారి. దాడులపై ఇరాన్ మిలిటరీ స్పందించింది. బీరుట్‌పై ఇజ్రాయెల్ మళ్లీ దాడి చేస్తే పశ్చిమాసియా మొత్తం యుద్ధంలోకి జారుకుంటుందని హెచ్చరించింది. ప్రస్తుతానికి దాడులు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాక్, సౌదీ అరేబియాపై కూడా ఇరాన్ దాడులు చేసినట్లు వార్తలొచ్చాయి. తమదేశంపై దాడి జరగలేదని సౌదీ ప్రకటించింది. తమదేశంలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్‌పై దాడి జరిగినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని మేజర్ జనరల్ తుర్కీ మాలికీ తెలిపారు. యెమెన్ నుంచి ఒక బాలిస్టిక్ క్షిపణి తమ సరిహద్దులవైపు దూసుకురావటంతో హెచ్చరిక సైరన్లు మోగాయని, ఆతర్వాత ఆ క్షిపణి రాడార్‌నుంచి మాయమైందని వివరించారు. కాగా, క్షిపణి దాడులను తక్షణం ఆపాలని ఇరాన్, ఇజ్రాయెల్‌లను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. శాంతి కోసం చర్చలు జరుగుతున్న సమయంలో మూర్ఖత్వంతో దాడులు చేసుకొంటూ పరిస్థితిని సంక్లిష్టం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం ట్రూత్ సోషల్‌లో వరుస పోస్టులు పెట్టారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ట్రంప్ స్వయంగా ఫోన్లో మాట్లాడినట్లు తెలిసింది. ఇరాన్ దాడి చేసినా ప్రతిదాడి చేయవద్దని నెతన్యాహుకు ట్రంప్ గట్టిగా చెప్పినట్లు సమాచారం. ఇరాన్ శాంతి ఒప్పందంపై సంతకం చేసేవరకు హోర్ముజ్ జలసంధిలో తమ నౌకాదళం దిగ్బంధనం కొనసాగుతుందని స్పష్టంచేశారు.

## రేవంత్‌ది తాలిబన్ తరహా పాలన: కవిత

**హైదరాబాద్, జూన్ 8 మీడియా టుడే**



రాష్ట్రంలోని ఆడపిల్లలకు, పేదలకు చదువును దూరంచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి హిట్లర్ మాత్రమే కాదు తాలిబన్ కూడా అని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలోని 27వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదిస్తామన్న ముఖ్యమంత్రిపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. తాలిబన్‌లు ఆడబిడ్డలకు చదువును దూరంచేశారని.. అదే తరహాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ స్కూళ్లను మూసేసి బాలికలకు విద్యావకాశాలు లేకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. 27వేల స్కూళ్లలో పనిచేస్తున్న 3 లక్షలకు పైగా ప్రభుత్వ టీచర్లను ఏం చేస్తారో చెప్పాలని, క్రమేణా ప్రభుత్వ విద్యను పేదలకు దూరంచేసి ప్రైవేటీకరించాలని చూస్తున్నారా..? అని ప్రశ్నించారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని టీఆర్ఎస్ కార్యాలయంలో 57 ఎస్సీ ఉప కులాల నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ఎస్సీల్లో 57 ఉప కులాలుంటే అందులో 47 ఉపకులాలకే ఆర్డీవోలు క్యాస్ట్ సర్టిఫికెట్లు జారీచేయడం విచారకరమన్నారు. అన్ని కులాలకు తహసీల్దార్‌లే వీటిని ఇచ్చేలా ఒత్తిడి తెస్తామన్నారు.

# డిప్యూటీ కలెక్టర్‌పై వేటు

**అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన రామునాయక్ సస్పెన్షన్**

**సర్కారీ భూములు అమ్మేసిన అధికారులు!**

**సహకరించిన ఉద్యోగుల్లో ఒకరు డిస్మిస్, మరొకరి సస్పెన్షన్**

**33.53 గజాల అక్రమ సేల్‌డీడ్‌ల రద్దుకు పొంగులేటి ఆదేశం**

**హైదరాబాద్, జూన్ 8మీడియా టుడే**

ప్రభుత్వ భూములు కాపాడాల్సిన అధికారులే వాటిని అక్రమార్కులకు అప్పగిస్తున్నారు. హౌసింగ్ బోర్డు భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి రూ.కోట్లు దండుకున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. 2013 నుంచి 2018 వరకు డిప్యుటేషన్ మీద హౌసింగ్ బోర్డు భూసేకరణ అధికారి (ఎల్ఏవో)గా పని చేసిన రామునాయక్ అనేక భూదందాలకు, అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడినట్లు విచారణలో తేలింది. దీంతో ప్రస్తుతం రెవెన్యూలో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న రామునాయక్‌ను సస్పెండ్ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాల గుర్తింపు కోసం హౌసింగ్ బోర్డు భూములను పరిశీలిస్తున్నారు. ఈ సమయంలో అతని భూ దందాలు వెలుగులోకి వచ్చాయని మంత్రి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో హౌసింగ్ బోర్డులో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ ఉద్యోగం నుంచి తొలగించిన ఇఫ్తాకర్ అహ్మద్ భార్య సుబియా సుల్తానా పేరుతో రాము.. హైకోర్టు 5-6 గేట్ల మధ్య ఉన్న హౌసింగ్ బోర్డు స్థలం 33.53 చదరపు గజాలను 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్‌పైనా విచారణ జరపాలని మంత్రి ఆదేశించారు. ఆ భూమి విలువ బహిరంగ మార్కెట్లో గజం రూ.2 లక్షలకు పైనే ఉంటుంది. 2025 ఏప్రిల్‌లో ఈ భూమిని సుబియా సుల్తానా మరొకరికి విక్రయించారు. దీంతో అక్రమ సేల్ డీడ్‌లను రద్దు చేయాలని మంత్రి అదేశించారు. భూ దందాలకు సంబంధించి 2017 నుంచి రామునాయక్‌పై పలు కేసులు ఉన్నట్లు పొంగులేటి తెలిపారు. విజయనగర్ కాలనీలో 400 చదరపు గజాలు, తుల్జాగూడలో 22 గజాలు, లక్ష్మీగూడలో 130 గజాలు, మహబూబ్ గంజ్‌లో 497 గజాల స్థలాలను పలువురి పేరుతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించినట్లు గుర్తించారు. ఈ కేసుల్లో సబ్ రిజిస్ట్రార్ల పాత్రపైనా విచారణ చేయనున్నట్లు మంత్రి వివరించారు. విచారణ నివేదిక అందిన తర్వాత శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ అక్రమాలకు సహకరించిన సూపరింటెండెంట్ వివేకానంద్‌కు మరో పదేళ్లు సర్వీసు ఉన్నా ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిపారు.

# రాజీనామా చేయాల్సిందే

**నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో అవకతవకలకు కేంద్ర విద్యా మంత్రి ప్రధాన్ బాధ్యత వహించాలి**

**ప్రతిపక్ష ఇండీ కూటమి భేటీలో తీర్మానం**

**దేశంలో సర్ పేరిట మోసపూరిత విధానాలు**

**దీనిపై సుప్రీం చీఫ్ జస్టిస్‌కు లేఖ రాస్తాం**

**ప్రతిపక్షాల మధ్య ఐక్యత బలోపేతం కావాలి**

**ఆగస్టు 5న హైదరాబాద్‌లో కూటమి భేటీ**

**ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన 22 పార్టీల నేతల సమావేశంలో నిర్ణయాలు**

**'కాక్రోచ్ పార్టీ'తో కలిసి పనిచేయడంపై చర్చ**

**కూటమికి నేతృత్వం వహించే సామర్థ్యం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని అంగీకారం!**

**ఐదు అంశాలపై అవగాహనకు వచ్చాం: ఖర్గే**

**అదో ఊహాజనిత కూటమి: బీజేపీ**




**న్యూఢిల్లీ, జూన్ 8 మీడియా టుడే**

నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, అక్రమాలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించాలని ప్రతిపక్ష ఇండీ కూటమి స్పష్టం చేసింది. ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. దేశంలో ఓట్ల దోపిడీ జరుగుతోందని.. సర్ ప్రక్రియ పేరిట మోసపూరిత విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించింది. దీనిపై త్వరలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తామని ప్రకటించింది. బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రతి రెండు నెలలకోసారి సమావేశం కావాలని, వచ్చే సమావేశాన్ని ఆగస్టు 5న హైదరాబాద్‌లో నిర్వహించాలని ఆలోచనకు వచ్చింది. సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో 22 పార్టీల నేతలు సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన భేటీలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులు, దేశ ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు. ప్రజా సమస్యలు, ఇతర అంశాల్లో కేంద్రంపై కలసికట్టుగా దాడి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్, మల్లికార్జున ఖర్గే, సమాజ్‌వాదీ అధినేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా, పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ, జేఎంఎం నేత సర్ఫరాజ్ అహ్మద్, ఎన్సీపీ (పవార్ ) నేత సుప్రియా సూలే, సీపీఎం నేత జాన్ బ్రిటాస్, సీపీఐ నేత డి.రాజా, సీపీఐఎంల్ నేత దిపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్పీ నేత ప్రేమచంద్రన్ తదితరులు పాల్గొన్నారు. శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రే, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ తదితరులు జూమ్ ద్వారా పాల్గొన్నారుకాగా, ప్రతిపక్ష ఇండి కూటమికి దూరం పాటిస్తున్న డీఎంకే, ఆప్ ప్రతినిధులెవరూ హాజరుకాలేదు. కాగా, ఇండి కూటమి భేటీలో ఐదు అంశాలపై అవగాహనకు వచ్చామని సమావేశం అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. సర్ ప్రక్రియ, ఓట్ల దోపిడీ, మోసపూరిత ఎన్నికలపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాస్తామని తెలిపారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థులు, యువత భవిష్యత్తును దెబ్బతీసిన కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు సమావేశాల్లో ప్రజా సమస్యలపై నిలదీయాలని నేతలంతా ఏకాభిప్రాయానికి వచ్చారని తెలిపారు. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ సహా కూటమి పక్షాలు వ్యవహరించిన తీరు, విభేదాలు, భవిష్యత్తుపైనా ఇండి కూటమి భేటీలో చర్చ జరిగినట్టు సమాచారం. ముఖ్యంగా కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో వామపక్షాలకు బీజేపీతో రాజకీయ అవగాహన ఉందంటూ కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను సీపీఎం నాయకుడు జాన్ బ్రిటనాస్, సీపీఐ నేత డి.రాజా ప్రస్తావించినట్టు తెలిసింది. ఇక బెంగాల్ ఎన్నికల సమయంలో, ఫలితాల తర్వాత జరుగుతున్న ప్రతీకార చర్యలను మమతా బెనర్జీ వివరించినట్టు సమాచారం. ఈ క్రమంలోనే కూటమిపక్షాలు పరస్పరం కించపర్చుకునేలా విమర్శలు చేసుకోవద్దని పేర్కొన్నట్టు తెలిసింది. కాగా, కాక్రోచ్ జనతా పార్టీతో కలిసి పనిచేద్దామని అఖిలేశ్, ఒమర్ అబ్దుల్లా ప్రతిపాదించగా..ప్రజాఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని మమత పేర్కొన్నట్టు సమాచారం. ఇకపై తాము ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలో భాగం కాబోమని డీఎంకే ప్రకటించింది. ఆ పార్టీ అధికార ప్రతినిధి టీకేఎస్ ఇళంగోవన్ సోమవారం చెన్నైలో విలేకరులతో మాట్లాడుతూ.. తాము ఇండియా కూటమికి దూరం కావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. ఇప్పటికే అనేక పార్టీలు ఇండియా కూటమికి దూరమయ్యాయని, డీఎంకే కూడా అదే మార్గాన్ని ఎంచుకుందని చెప్పారు. మొన్నటివరకూ తమ మిత్రపక్షాలుగా ఉన్న కాంగ్రెస్, ఐయూఎంఎల్, వీసీకే కూడా టీవీకే ప్రభుత్వంలో భాగమయ్యాయని వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఆప్ కూడా ఇండియా కూటమి నుంచి బయటకు వెళ్లిపోయిందని, తాము కూడా కూటమిలో లేమని పేర్కొన్నారు.

# నీట్ యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్

**- లక్షాలాది విద్యార్థులను,వారి కుటుంబాలను అతలాకుతలం చేసింది**

**ఈ ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతూనే ఉంది**

CBSE **2026** On Screen Marking - OSM **విధానంలో లోపాలు**

**అనురాధ రావు - బాలల హక్కుల సంఘం**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 8:** ప్రపంచ సమయాన్ని మార్చే ముందు భూమధ్య రేఖ ఎక్కడ ఉందో మన కేంద్ర విద్యాశాఖ మంత్రి గారికి తెలుసా? April నెల 2026 ఉజ్జయినిలో జరిగిన అంతర్జాతీయ »»Master of Time సదస్సు" లో ధర్మేంద్ర ప్రదాన్ గారు మాట్లాడుతూ, ప్రపంచం ఇప్పుడు ఉపయోగిస్తున్న Greenwich Mean Time (GMT)స్థానంలో మహకాల్ స్టాండర్డ్ టైం పరిగణలోకి తీసుకోవాలని సూచించిన మహా మేధావి మన కేంద్ర విద్యాశాఖ మంత్రి .ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం ఎంటంటే,ఉజ్జయినిలో ఈ భుమధ్య రేఖ మరియు కర్కాటక రేఖ కలుస్తాయని చెప్పారు.అంటే ఎంత మేధావో మన మంత్రి గారు, అవి సమాంతర రేఖలు, భౌగోళికంగా కలిసే అవకాశం లేదు అనే విషయం తెలియదా? అందుకే విద్యాశాఖ మంత్రి అయ్యారు.ప్రపంచ సమయ ప్రమాణాన్ని మార్చడం అనేది అంతంతీయ స్థాయి విషయం అని కూడ తెలియని మేధావి చేతిలో విద్యావ్యవస్థ ఉంది.ఒక దేశ ప్రధాని కాని,మంత్రి కాని ఈ టైం మార్చగలరా? May 3e Ôû~q NEET UG 2026 పరీక్ష నిర్వహించారు,22 లక్షలకు పైగా విద్యార్థులు రాశారు.ప్రతి సంవత్సరం లాగే పరీక్షా ప్రశ్నాపత్రం లీక్ కావడం,పరీక్ష రద్దు చేయడం జరిగింది.సంవత్సరాలు మారుతున్నాయి కాని పేపర్ లీకేజీ మాత్రం ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నాయి, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నది ప్రభుత్వం.పరీక్ష రద్దు,మళ్లి పరీక్ష నిర్వహణ అనే స్థాయికి ఎదిగాం.ఒక పేపర్ లీక్ అంటే లక్షాలాది విద్యార్థులను,వారి కుటుంబాలను అతలాకుతలం చేయడం.ఎన్ని కుటుంబాలు ఆవేదనకు గురైతాయి? తల్లిదండ్రులు తమ కలలను పిల్లల పై పెట్టుకుంటారు. ఆ కలలు బుడిదైతే బాధ్యత ఎవరిది?.చీజుజు కోసం ఆరవ తరగతి నుండే కోచింగ్ ప్రారంభం అవుతుంది.దానికోసం అధిక ఫీజులు వసూలు చేస్తాయి పాఠశాలలు.ఇంటర్ లో సెపరేట్ కోచింగ్.ఎంత డబ్బు ఖర్చు అవుతుందో తెలిసిన విషయమే. ఒక సాధారణ కుటుంబం మళ్లి మళ్లి ఇలా ఖర్చు చేయాలి అంటే ఆ కుటుంబం వీధిన పడ్డట్టు.అటు మానసికంగా, ఇటు ఆర్థికంగా దెబ్బ తింటున్న కుటుంబాలు ఎన్నో.ఈ ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతూనే ఉంది.ఇక ఈ సమస్య ఉండగానే జదీూజు 2026 On Screen Marking - OSM విధానంలో లోపాలు బయట పడ్డాయి. వేల సంఖ్యలో విద్యార్థులు మార్కింగ్ లోపాల పై ఫిర్యాదులు చేశారు.ఒకరి ఆన్సర్ షీట్ వేరే వాళ్ళకు, ఒకరికి ఖాళీ షీట్, ఒక ప్రశ్న కు వేరే ఆన్సర్ అలా రకాల రకాలుగా వచ్చాయి. ఇక దరఖాస్తుల పేరిట 100 రూపాయలు, వెరిఫికేషన్కు వంద, ప్రశ్నలు చూడాలి అంటే ప్రతి ప్రశ్నకు 25 రూపాయలు ఇలా దోచుకోవడం. అవకతవకలపై విద్యాశాఖ మంత్రి ఒప్పుకున్నారు - వ్యత్యాసాలు ఉన్నాయి అని కాజువల్ అన్నారు.కాని ఏం చేశారు ఆ తప్పు చేసిన వారిని ? 2019 లో గ్లోబరీనా చేసిన నిర్వాకానికి 25 మంది విద్యార్థులు బలి అయ్యారు. ఇలాంటిఅదే గ్లోబరీనా కంపెనీకే (పేరు మార్చుకున్నా) ఈ On Screen Marking పనిని అప్పగించారు.ఇట్లా జరిగితే వేరే ఏదేశ ప్రజలైనా నిలదిసే వారు, కాని మన దేశంలో నాకెందుకు అని అనుకోవడం.ఇదే తమ పిల్లలకు జరిగితే ఊరుకుంటారా? మనకున్న చట్టాలను గౌరవిస్తే ఇన్ని దారుణాలు జరిగేవా? ఇంత మంది విద్యార్థులు చనిపోతే కనీసం బాధ్యత లేని ప్రభుత్వం.మన ప్రధానమంత్రి కి చదువు గురించి పట్టదు, పిల్లలు ఆశగా మన్ కి బాత్ ప్రోగ్రాం చూస్తే/వింటే ఒక్క మాట కూడ ఈ సమస్యలపై స్పందించలేదు .ఎప్పుడైతే విద్యావ్యవస్థ పై నమ్మకం కోల్పోతామో,భవిష్యత్తు పై నమ్మకం కోల్పోతాం.ఇలాంటి వారు వారి పదవులకు రాజీనామ చేయాలని బాలల హక్కుల సంఘం డిమాండ్.6వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులకు జరిగిన అన్యాయం గురించి నిరసన ప్రదర్శన జరిగింది. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఆ ప్రదర్శనలో బాలల హక్కుల సంఘం తరఫున తమ డిమాండ్ తెలిపింది.సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు పిల్లల సమస్యల పట్ల మన గొంతు విప్పుదాం. మళ్లి ఇవి పునరావృతం కాకుండా చూడాల్సిన భాద్యత ప్రభుత్వానిదే,కాని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా ఉంది, న్యాయ వ్యవస్థను పటిష్ట చట్టపరమైన చర్య తీసుకోవాలి అని విన్నపం.

# ధరలను అదుపు చేయడంలో పాలకులు విఫలం

**పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి**

**కార్పొరేట్ దోపిడిని అరికట్టాలి - ఎంసిపిఐ(యు) కలెక్టరేట్ ధర్నాలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 8,మీడియా టుడే.** విపరీతంగా పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు కనీస అవసరాలు తీర్చుకోలేక అనేక అవస్థలు పడుతున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) చట్టాన్ని చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ పిలుపుమేరకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏకశిలా పార్క్ నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వచ్చి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా ప్రజలు రైతులు కార్మికులు మరియు ఆదివాసీలు తీవ్రమైన సామాజిక ఆర్థిక మరియు పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటున్నారని, మరోవైపు ఆకాశాన్నంటిన ధరలు, ద్రవ్యోల్బణం, నిత్యవసర వస్తువుల ధరలు, ధనిక పేదల అంతరాలు, పారిశ్రామిక సంస్థలు మూతపడటం, వ్యవసాయ సంక్షోభం అలాగే పర్యావరణ పరిరక్షణ లేకపోవడం వల్ల అందరిని ప్రభావితం చేసే ప్రకృతి వైపరీత్యాలకు కారణం అవుతున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సంక్షేమాన్ని దేశ రక్షణను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన చేసి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. అందుకని సామాన్య ప్రజలపై భారీ ఆర్థిక భారాన్ని మోపి చమురు కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే పెట్రోల్ డీజిల్ సహజవాయువు మరియు ఎరువుల ధరల పెంపును ఉపసంహరించాలన్నారు. ప్రజలకు హాని కలిగించే అమెరికా వాణిజ్య ఒప్పందం నుండి వ్యవసాయ ఉత్పత్తులు పాడి ఉత్పత్తులు పండ్లు మరియు కూరగాయలను మినహాయించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా కనీసం మద్దతు ధరను నిర్ణయించి చట్టబద్ధమైన హోదా కల్పించి అంతకంటే తక్కువకు కొనుగోలు చేసే వారిపై శిక్షలు విధించాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను మరియు ధరల కమిషన్ను చట్టబద్ధమైన సంస్థగా మార్చాలన్నారు. కార్మికులను నియంతృత్వంగా దోచుకునే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి పాత చట్టాలను యధావిధిగా అమలు చేయాలని మహిళలపై పసిపిల్లలపై పెరుగుతున్న అఘాయిత్యాలను లైంగిక దాడులను అరికట్టి రాజకీయ సంబంధం లేకుండా దోషులను కఠినంగా శిక్షించాలి. నీటి పేపర్ లీకేజీ సీబీఎస్ఈ మూల్యాంకన కుంభకోణాలపై సంబంధిత కేంద్ర మంత్రి రాజీనామా చేసేలా ఆదేశించి విద్యార్థులకు వ్యవస్థపై నమ్రత కల్పించాలని, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమను మరియు క్యూబా పై దాడి చేస్తామన్న బెదిరింపులను ఇరాన్ వెనిజులా పై దాడులను దేశరదుగా ఖండించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద గారికి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర నాయకులు మోర్తాల చందర్ రావు, గోనె కుమారస్వామి, సింగతి సాంబయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోతు సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కనకం సంధ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ బాసిపాక రమేష్ అప్పనపురి నర్సయ్య మాలి ప్రభాకర్ బల్సుకురి నర్సయ్య ఐతం నాగేష్ బిట్ల సమ్మయ్య పరిమళ గోవర్ధన్ రాజు జట్టి రాజు ఉడుత గణేష్ లతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వార్డు సభలతో ప్రజల సమస్యలకు పరిష్కారం

**- నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్**

**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 8, మీడియా టుడే.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 8, 17, 19, 20 వార్డుల్లో సోమవారం వార్డు సభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ప్రత్యక్షంగా వివరాలు సేకరించారు.ఈ సంద ర్భంగా చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలు, సమస్యలు నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వేదికలే వార్డు సభలని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగానే పట్టణ అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న వారు గానీ, కొత్తగా అర్హత పొందిన వారు గానీ వార్డు సభల ద్వారా మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు.పట్టణ పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని ప్రజలకు సూచిం చారు. స్వచ్ఛమైన పట్టణ నిర్మాణంతో పాటు పర్యావరణ పరిరక్షణలో కూడా ప్రజలు భాగస్వా ములు కావాలని కోరారు.నర్సంపేట పట్టణంలో రహదారులు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇప్పటికే అనేక పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవు తుందని అన్నారు.వార్డు సభల్లో ప్రజల నుండి వినతులు, దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి



కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు శ్రీరామోజు రోజారాణి, ఎండి అయూబ్ ఖాన్, ఎలకంటి విజయ్ కుమార్, దొంగల రజిత, అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా గ్రామసభ

**జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్**



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 8:** గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో ఈ రోజు గ్రామ సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీలు, పర్యావరణం హౌసింగ్ ఇండ్లు పింఛన్లు సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో విస్తృతంగా చర్చించారు.గ్రామస్తులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ముఖ్యఅతిథిగా మండల ఎమ్మార్వో స్రవంతి ఏ ఈ ఓ, జిపిఓ గోపయ్య, గ్రామ కార్యదర్శి సునీత, వార్డు సభ్యులు గుండు లక్ష్మమ్మ గురవయ్య గౌడ్, అమరావతి తిమోతి రాజు, గుండు ఉషారాణి,పిడమర్తి ఈశ్వరమ్మ,అమరారపు పీటర్, కాంపాటి రాజు, అంగన్వాడీ టీచర్స్ నాగమణి, కలమ్మ,వివో ఏలు గుండు అంజమ్మ,గుండు అన్నపూర్ణ డాక్టర్, ఆశా వర్కర్లు, సమ భావన సంఘం మహిళలు,వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాట్ నెట్ డెవలపర్ల అన్వేషణలో గీతం

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 8 :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని అధునాతన సాంకేతిక పరిష్కారాల కేంద్రం ( సిఏటిఎస్) అనుభవజ్ఞులైన డాట్ నెట్ డెవలపర్ల కోసం నియామక ప్రక్రియ ప్రకటించింది. ఆసక్తి గల అభ్యర్థులు 2026 జూన్ 13, 14 తేదీలలో జరిగే డైరెక్ట్ వాక్-ఇన్ ఇంటర్వ్యూలో పాల్గొనవలసిందిగా కోరుతూ సోమవారం ఒక ప్రకటనను వెలువరించింది. పటిష్టమైన సాఫ్ట్ వేర్ సొల్యూషన్ల రూపకల్పన, అభివృద్ధి, అమలు చేయడంలో 3 నుంచి 20 సంవత్సరాల అనుభవం ఉన్న ప్రతిభావంతులైన నిపుణుల కోసం విశ్వవిద్యాలయం అన్వేషిస్తోందని తెలిపారు. అభ్యర్థులకు ఏ ఎస్ పి, ఎన్ఈటి, ఎంబీసీ, ఎన్ఈటి కోర్, వెబ్ ఐపీఎల్ అండ్ ఎస్ క్యూ ఎల్ సర్వర్ డేటాబేస్ టెక్నాలజీలలో బలమైన సాంకేతిక నైపుణ్యం ఉండాలని స్పష్టీకరించారు. దరఖాస్తుదారులు కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లేదా సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలన్నారు. ఎడ్యుకేషన్ టెక్నాలజీ ( ఈ డి టెక్) లేదా హెల్త్ కేర్ ఐటీ సిస్టమ్స్ లో అనుభవం అదనపు అర్హతగా పరిగణిస్తామని తెలిపారు. అభ్యర్థి అనుభవం, నైపుణ్యాలు, ఆయా పోస్టులకు అనుగుణంగా వారు ఒడుపుగా వ్యవహరించే విధానాన్ని అనుసరించి వార్షిక వేతన ప్యాకేజీ 3.5 లక్షల నుంచి 25 లక్షల రూపాయలు, లేదా అంతకంటే ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అసాధారణ ప్రతిభ ఉన్న వారికి, వారి యోగ్యత, నైపుణ్యం ఆధారంగా అధిక వేతనం అందిస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నోటిఫికేషన్ లో పేర్కొన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా లేదా అధికారిక వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ గీతం . ఏ డ్యూ ను సందర్శించడం ద్వారా నియామక ప్రక్రియ కోసం నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఈ నియామక కార్యక్రమం, అత్యంత నైపుణ్యం కలిగిన టెక్నాలజీ వర్క్ ఫోర్సును నిర్మించడానికి, సి ఏ టి ఎస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి గీతం యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తోందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 5 వ దశలో భాగంగా స్పెషల్ వార్డు సభల నిర్వహణ



**హాలియా టౌన్: నల్లగొండ జిల్లా మీడియా టుడే**
పురపాలక సంఘం హాలియా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పురపాలక సంఘం హాలియా గౌరవ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారి అధ్యక్షతన 10,11,12 వార్డుల వార్డు సభ కార్యక్రమాన్ని అనుముల ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ చింతల చంద్రా రెడ్డి గారు ప్రసంగిస్తూ ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా హాలియా మున్సిపాలిటీలో చేపట్టిన వివిధ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్స్,వార్డులలో ప్రధాన రహదారుల వెంబడి వ్యర్థాలను తొలగించే కార్యక్రమం చేయటం జరిగింది.ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు జూట్ మరియు గుడ్డతో తయారుచేసిన సంచులను వినియోగిం చాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి గారు ప్రసంగిస్తూ జిల్లా కలెక్టర్ నల్లగొండ గారి ఆదేశాలనుసారం ఘన వ్యర్థాల నిర్వహణ 2026 రూల్స్ ను వివరిస్తూ మన ఇంటి నుండి వచ్చే వ్యర్థాలను తడి,పొడి మరియు సానిటరీ వేస్ట్, స్పెషల్ కేర్ వేస్ట్ నాలుగు రకాలుగా విభజించాలని,అదేవిధంగా కొత్తగా నిర్మాణాలను చేపట్టేవారు ప్రతి ఒక్కరు వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలు నిర్మించాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని స్వచ్ఛ ప్లాస్టిక్ బ్యాన్ ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. అనంతరం స్పెషల్ వార్డు సభల కరపత్రాలను విడుదల చేసి ప్రజలకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వ స్కీం పొందిన లబ్ధిదారులు మాట్లాడడం జరిగింది.వార్డు ప్రజల నుండి పలు ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 11 వ వార్డు కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్ నాయక్ గారు,12 వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్ గారు,అనుముల మండల ఎంఏఓ,హాలియా పట్టణ ాా.× గారు,అనుముల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పట్టణ పుర ప్రముఖులు, పులి సత్యం, మిట్టపల్లి శ్రీనివాస్, కూరాకుల మల్లయ్య, తక్కలపల్లి బొర్రయ్య అంగన్వాడీ టీచర్స్ ,ఆశా వర్కర్లు,వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ,స్వయం సహాయక సంఘాల ఆర్.పి లు,మహిళలు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, జూన్ 9, 2026

## మల్లంపల్లిలో ఘనంగా పూడికతీత పనులు ప్రారంభం: చెరువుల పునరుద్ధరణతోనే గ్రామాభివృద్ధి

**మల్లంపల్లి, జూన్ 08(మీడియా టుడే )**



మల్లంపల్లి గ్రామంలోని మంచినీళ్లపల్లి చెరువులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+రా) కింద చేపట్టిన పూడికతీత పనులను సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు స్థానికంగానే ఉపాధి లభిస్తుందని, చెరువులో పూడిక తీయడం వల్ల నీటి నిలువ సామర్థ్యం పెరిగి చుట్టుపక్కల బోరుబావుల్లో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. అలాగే, చెరువులోని సారమంతమైన నల్లమట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకుంటే అది పంటలకు సహజమైన ఎరువుగా పనిచేసి వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంకం సురేష్, వార్డు మెంబర్ కొంగరి నరేందర్, టీపీ సాలయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టి రెడ్డి రామ్ రెడ్డి, గొర్రె కుమార్, విజేందర్ రెడ్డి, మోసిన్, మంద కుమార్, కర్ణాకర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కోకిల శీను మరియు ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో విద్యాసాగర్ జామి ప్రసాదరావుకు ఘన సన్మానం

**మందమర్రి / మీడియా టుడే,జూన్ 8 2026:**



రాజమహేంద్రవరం వేదికగా జూన్ 6, 7 తేదీలలో జరిగిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, సింగరేణి కాలరీస్ పాఠశాల కళ్యాణిఖని సీనియర్ హిందీ పండితులు విద్యాసాగర్ జామి ప్రసాదరావు జాతీయ సమన్వయకర్తగా పాల్గొని విశేష గుర్తింపు పొందారు.చైతన్య సారస్వత పరిషత్, శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాసభలు దేశ విదేశాల నుంచి వచ్చిన సాహితీవేత్తలు, కవులు, రచయితలు, భాషాభిమానుల సమక్షంలో వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా విద్యాసాగర్ జామి ప్రసాదరావు రచించిన విద్యా, సాహిత్య రంగాలకు సంబంధించిన పలు గ్రంథాలను సభా వేదికపై ఆవిష్కరించి విడుదల చేశారు.తెలుగు భాషా వికాసం, సాహిత్యాభివృద్ధికి ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన మహాసభల నిర్వాహకులు, ప్రముఖ సాహితీవేత్తలు ఆయనను శాలువా, మెమెంటో, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయి సాహిత్య వేదికపై మందమర్రికి చెందిన సాహితీవేత్తకు ఈ గౌరవం లభించడం జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ జామి ప్రసాదరావుకు సాహితీవేత్తలు, విద్యావేత్తలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో ఆయన పోషించిన చురుకైన పాత్ర మందమర్రి పట్టణానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని కొనియాడారు.

## గ్రామసభ సమగ్రమైన వేదిక

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 8**



గ్రామాల్లో ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు గ్రామ సభలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం చేగుంట మండల కేంద్రంలోని గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామ సభల ద్వారా గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియ, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల సేద్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్యం, కాలుష్య నియంత్రణ, సురక్షిత తాగునీటి నిర్వహణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 8**

ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి దరఖాస్తులు సమర్పించారు.ప్రజావాణి దరఖాస్తుల్లో పెన్షన్లు 15, భూభారతి 24, ఇందిరమ్మ ఇండ్లు 15, ఇతర 40, మొత్తం 94 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజలు సుదూర ప్రాంతాల నుండి వచ్చి సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 8, 2026:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన గ్రామ/డివిజన్/వార్డు సభలలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31, 32 డివిజన్లకు సంబంధించి లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన డివిజన్ సభకు డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, 31వ డివిజన్ కార్పొరేటర్ సంపత్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ/డివిజన్/వార్డు సభలు నిర్వహించి, పారిశుధ్యం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ, అరైవ్-అలైవ్, ఇందిరమ్మ ఇండ్లు, సంబంధిత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, తడి చెత్త, పొడి చెత్త, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వేరువేరుగా సేకరించి నిర్వీర్యం చేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని, వర్షం వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాల అందజేత, స్వీకరణ, చనిపోయిన, డబుల్, షిఫ్టెడ్ ఓటర్ల తొలగింపు ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్- అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, గత సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహార పథకం కూడా అందించడం జరుగుతుందని, జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్యం, విద్య, మహిళా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల తహసిల్దార్ల దృష్టికి తీసుకురావచ్చని, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ ప్రజలందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ద్వారా అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాలికల సంరక్షణ కొరకు షీ టీం సభ్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలని, తెలిసిన వాళ్ళు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించినట్లు సమాచారం ఇస్తే వారిని డి-అడిక్షన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తితే 100 నెంబర్ కు డయల్ చేసి వెంటనే సమాచారం అందించడం ద్వారా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ మాట్లాడుతూ "మంచిర్యాల శుభ్రత- ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత" నినాదంతో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, వీధి దీపాలు, రోడ్ల మరమ్మత్తులు, త్రాగునీటి సదుపాయం, మురుగు కాలువల నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజాపాలన ద్వారా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, ఎలాంటి అవినీతి, దళారీ వ్యవస్థకు అవకాశం లేకుండా పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల సంబంధిత ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయనైనది

## రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై సమీక్ష

### గ్రామ సభలలో పాల్గొన్న ఎంపీడీవో : జి. జలంధర్ రెడ్డి

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 08**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి, సుంకిశాల గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న" ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99" లో బాగంగా గ్రామసభలు జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించ బడుచున్న గ్రామ సభలో సోమవారం రోజు ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి వెల్వర్తి సుంకిశాల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమై రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఆయా పథకాలు అమలు తీరును సమీక్షించి లబ్ధిదారులు పొందుతున్న ప్రయోజనాలపై ఆరా తీశారు. ప్రజల అభిప్రాయాలు సమస్యలు సూచనలు తెలుసుకొని సంబంధిత అంశాలపై చర్చించారు. అదేవిధంగా రైతులకు పంట అవశేషాలు దాహనాన్ని పూర్తిగా నివారించాలని కాల్చడం వల్ల నేల సారవంతత తగ్గడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు. పంట ఆవశేషాలు శాస్త్రీయ పద్ధతులలో వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు నాణ్యమైన విద్య సదుపాయాలు డిజిటల్ విద్య అవకాశాలు మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామసభల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ పథకాలపై తమ అభిప్రాయాలు సమస్యలు సూచనలు తెలియజేసి గ్రామ సభను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. దశరథ నాయక్ పాల్గొన్నారు అలాగే సంబంధిత గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు ప్రజాపతినిధులు అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామసభలు విజయవంతం చేశారు.





## పోషకాహారం, విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం



**మందమర్రి / మీడియా టుడే,జూన్ 8 2026:**

సారంగపల్లి గ్రామపంచాయితి కార్యాలయంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హోం సైన్స్ శాస్త్రవేత్త డా. గెడ్డం ప్రియ సుగంధి రైతులకు పోషకాహారం, సమతుల్య ఆహారం మరియు వ్యవసాయ ఉత్పత్తుల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హోం సైన్స్ శాస్త్రవేత్త మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండేందుకు రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను చేర్చుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో పోషకాహార తోటలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాజా కూరగాయలు, ఆకుకూరలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు పండించే మామిడి, టమాటా వంటి పంటలకు విలువ జోడించడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. మామిడితో జామ్, జ్యూస్, పల్ప్, పికిల్ వంటి ఉత్పత్తులు, టమాటాతో సాస్, కెచప్, ప్యూరీ వంటి ఉత్పత్తులు తయారు చేసి మార్కెట్లో విక్రయించడం ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని తెలిపారు. పంటల కోత అనంతరం నష్టాలను తగ్గించడంలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు వృద్ధులకు సమతుల్య ఆహారం అత్యంత అవసరమని వివరించారు. రైతు కుటుంబాల్లో పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, సర్పంచ్ బచ్చలి రాములు, పంచాయితి కార్యదర్శి సవ్య, వివిధ శాఖల అధికారులు, రైతులు,పాల్గొన్నారు.

## వాతావరణంఅనువుగాఉన్నప్పుడే విత్తనాలువిత్తుకోవాలి

### నేలకొండపల్లిమండలవ్యవసాయ శాఖ అధికారి రాధా

**నేలకొండపల్లి జూన్ 8మీడియా టుడే**




భూమి తగినంత తేమ సంతరించుకున్నప్పుడే పంటలకు అనుకూలంగా ఉంటుందని నేలకొండపల్లిమండలవ్యవసాయ శాఖ అధికారి రాధ చెప్పారు. ప్రస్తుతం వాతావరణం ఎల్లినో ప్రభావం కారణంగా వర్షాలు ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున తొందరపడి రైతులు విత్తనాలు విత్తుకోవద్దని నేలకొండపల్లిమండలవ్యవసాయ అధికారి రాధా రైతులకు సూచించారు. సోమవారం ఆమె మీడియా టుడే ప్రతినిధులతో మాట్లాడుతూ. వర్షాలు పూర్తిస్థాయిలో కురిసి భూమి తగినంతతేమసంతరించుకున్నప్పుడే పత్తి విత్తనాలు నాటాలని ప్రస్తుతంవాతావరణసహకరించనందున తొందరపడి చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. భూమి చల్లబడేందుకు కనీసం 60 నుంచి 100 మిల్లీమీటర్లు వరకు వర్షపాతం అవసరం ఉన్నందున రైతులందరూ అలాంటి అనువైన సమయంలో విత్తనాలు విత్తుకోవటం శుభ పరిణామన్నారు.అధిక ధరలకు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి పొడి నెలలో విత్తితే మొలకలు సరిగారాక నష్టపోయే ప్రమాదంఉందనిఆమె చెప్పారు. పత్తి విత్తనాల విత్తన కాలం జూలై 15 వరకు కొనసాగుతున్నందున రైతులు ఆందోళన చెందకుండా వాతావరణ మార్పులను గమనించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆమె చెప్పారు.

# భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**

**-రూ.97 లక్షల సుడా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**-రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనం ప్రారంభం**

**-రఘునాథపాలెం మండలం వి.వి.పాలెంలో పర్యటించిన మంత్రి తుమ్మల**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల ఉపకేంద్ర స్థాయి లో పశు వైద్యశాల భవనం వి.వి.పాలెంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పశు సంపద రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని తెలిపారు.జిల్లా పశు వైద్యశాలకు పరిసర ఐదు, ఆరు జిల్లాల్లో మంచి గుర్తింపు ఉందని, కొన్ని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు భూమి వినియోగం సమర్థవంతంగా ఉండాలని సూచించారు. పాఠశాలల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాల్లో లేదా వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను మరమ్మతులు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ వెంకట్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఉప సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్, ఆత్మ చైర్మన్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 8**
వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జి జి హెచ్ ఎస్ సూపరిండెంట్ డాక్టర్ సునీత, ఆధ్వర్యంలోనిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆర్ఎంఓ డాక్టర్ షర్మిల, జి జి హెచ్ ఎస్ ఆర్ ఎం ఓ రేవతి డి సి హెచ్ ఎస్ శివదయాల్, ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా హెచ్ ఓ డి జనరల్ మెడిసిన్ డాక్టర్ రవీంద్ర కుమార్, డాక్టర్ రాజేశ్వరి , మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ పావని, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు. బోస్ రాజశేఖర్ , బోని, కౌన్సిలర్ విశ్వం లతో కలిసి ఆసుపత్రుల అభివృద్ధి సంఘం సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి పనులకు గాను అవసరమైన బడ్జెట్ కేటాయింపు కొరకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిబ్బంది నియామకం, ఆసుపత్రి నిర్వహణ, అంబులెన్స్ ఇతర అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్ర చికిత్స, వైద్య పరికరాలు, పెండింగ్ బిల్లుల కోసం చర్చించడం జరిగింది అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆ దిశగా నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులలోని వార్డులు, పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, , ఆసుపత్రిలో ప్రజా ప్రయోజనకరంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని తెలిపారు.అనంతరం నూతనంగా నిర్మించి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి, వైద్యాధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

**నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం బిల్లులు విడుదల - రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**

**కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కేవలం ఇళ్ల మంజూరుతోనే బాధ్యత ముగిసిపోయిందని భావించకుండా నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని తెలిపారు.రాజుపేట గ్రామంలో వన్నాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.రాజుపేట గ్రామంలో మంజూరైన గృహాల్లో నాలుగు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని, గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మం జూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్లు పూర్తై గృహ ప్రవేశాలు నిర్వహి ంచినట్లు పేర్కొన్నారు.ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.ఈ లక్ష్యంతోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామని వెల్లడించారు.అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈ కార్యక్ర మాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతి ంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నక్ష సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు - వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08**
నక్ష (నేషనల్ జియో స్పాషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబీటెషన్స్) సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. " నక్ష " సర్వే పురోగతి తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ మాట్లాడి.. సర్వే ఎక్కడి వరకు పూర్తి చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. కేంద్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నక్ష కింద దేశంలోని 150 అర్బన్ లోకల్ బాడీస్ ను ఎంపిక చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీలు ఎంపిక చేశారని తెలిపారు. జూలై నెలాఖారులోగా మొత్తం సర్వే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.



**పకడ్బందీగా పూర్తి చేయిస్తాం**
వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష కార్యక్రమం కింద ఐదు విలీన గ్రామాల్లో కలిపి మొత్తం 307 బ్లాక్స్ ఉన్నాయని, ఇప్పటివరకు 49 పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 14, 984 ఇండ్లు ఉండగా, 6707 ఇండ్ల సర్వే పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు పకడ్బందీగా పూర్తి చేయిస్తామని వివరించారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, టీపీఓ అన్సార్ తదితరులు ఉన్నారు.

# నాచేపల్లి లో క్రీడా మైదానాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**నేలకొండపల్లి జూన్ 8 మీడియా టుడే**



నేలకొండపల్లి మండలం నాచేపల్లి లో చైతన్య ఫౌండేషన్ వారి సహకారంతో పాటు గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న క్రీడా మైదానాన్ని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పి ఏ తుంబూరుదయాకర్రెడ్డి సోమవారంప్రారంభించారు .ఏ5సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోఆటస్థలంఏర్పాటు చేసుకోవడంఅభినందనీయమన్నారుక్రీడలుమానసికఉల్లాసాన్నిపెంపొందిస్తాయనిఆయనతెలిపారు.యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుతో పాటు ఆటల పైదృష్టిసాధించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడుకొడాలి గోవిందరావు, మార్కెట్కమిటీచైర్మన ్.వెన్నపూసలసీతారాములు,సర్పంచ్ భూక్యా మౌనిక.ఉప సర్పంచ్ ముంద్ర నాగప్రసాద్, నాయకులు నెల్లూరి భద్రయ్య, నల్లాని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలు విన్న జిల్లా ఎస్పీ

**అందిన ఫిర్యాదులపై సత్వర చర్యలకు అధికారులకు ఆదేశాలు**

**ప్రజలకు న్యాయం చేయడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది**



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 8
మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్‌ఐలకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌వోలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా పోలీసు అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. చట్ట ప్రకారం ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తోందని, దీంతో పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతోందని ఎస్పీ

# డాక్టరేట్ అవార్డు పొందిన సదానందం గౌడు కు గ్రామస్తుల పౌర సన్మానం మన ఊరికే గర్వకారణం

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 08**



సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడు గారికి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీచే చెన్నై లోని భారతీయ విద్యా భవన్ లో మే 17 ఆదివారం రోజున గౌరవ డాక్టరేట్ పురస్కారం పొందిన సందర్భంగా చెన్నంపల్లి వెంకటాపుర్ గ్రామ ప్రజలు,యువకులు స్టేజి పైన శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ సామాజిక విద్యావేత్త ,నీతి నిజాయితీ, అంకితభావంతో సదానందం గౌడు చేసిన కృషి కి డాక్టరేట్ పురస్కారంతో గౌరవించడం మన తెలంగాణ ప్రాంతానికి మన ఊరికి గర్వకారణం అని పేర్కొన్నారు.యువ నాయకులు లక్ష్మి నారాయణ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి తాలూకా, తలకొండపల్లి మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో సదానందం గౌడు జన్మించారు. చిన్నతనం నుండే ప్రభుత్వ హాస్టల్లో మంచిగా చదువుకోని ప్రసిద్ధ ఉస్మానియా యూనివర్సిటీలో పీూ,వీూష్ట్రఅశ్రీ,దీ.జు,ూజు ఫస్ట్ క్లాసులో పట్టా పొందారు.విద్యా రంగంలో గత 26 ఏండ్లుగా లెక్చరర్ గా వారు చేసిన సేవలు ,పర్యావరణ పరిరక్షణకై చేసిన కృషి, సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేశారని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలోకి ఎదగాలని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు, రాము గౌడ్, శ్రీశైలం గౌడ్ చంద్రయ్య గౌడ్, ఆంంజనేయులు, శంకరయ్య గౌడ్,శ్రీకాంత్ శివరాజ్,లాల్ కుమార్, శివ,గ్రామ యువకులు రైతులు బంధువులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ పారిశుద్ధ్య సమస్యలపై ప్రజావాణిలో గళమెత్తిన రాచకొండ శివకుమార్

**- వర్షాకాలం నేపథ్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు వినతి**

**ఉప్పల్, జూన్ 8 (మీడియా టుడే ప్రతినిధి):**



బీరప్పగడ్డ డివిజన్‌లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రాచకొండ శివకుమార్ ఫిర్యాదు చేశారు. ఉప్పల్ జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు.డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సకాలంలో చెత్త తొలగింపు జరగకపోవడం, వీధుల పరిశుభ్రత లోపించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కొనసాగితే దోమల వ్యాప్తితో పాటు అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.బీరప్పగడ్డలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, ప్రతిరోజూ శుభ్రత పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల తరఫున సమర్పించిన ఫిర్యాదుపై అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, దిగంబర్, దత్తా, కార్తిక్ రాజ్, కాలనీ ప్రతినిధులు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తె శుభ సందర్భంగా అన్నదాతలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 8:**
వానాకాలం వ్యవసాయానికి శ్రీకారం చుట్టే మృగశిర కార్తె ప్రారంభమవుతున్న ఈ శుభ సందర్భంలో అన్నదాతలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయం పండుగగా, తొలకరి పలకరింపు రైతులు, రైతు కూలీల ఇళ్లల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు. వాతావరణ శాఖ, రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలకు సిద్ధం కావాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో వేగంగా వస్తున్న మార్పులు, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందస్తు అంచనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రైతాంగాన్ని కోరారు. కొన్ని పరిమితమైన పంటల సాగుపైన దృష్టి సారించడం వల్ల పప్పుధాన్యాలు, వేరుశనగ, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను అధిగమించడంతో పాటు వరుసగా ఒకే పంటను సాగు చేయడం వల్ల నేల సారం తగ్గి తెగుళ్ల సమస్యలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా పంట మార్పిడి వల్ల నేల సారం పెరగడమే కాకుండా దీర్ఘకాలంలో అధిక దిగుబడులు అందించే పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ మృగశిర కార్తె అన్నదాతలకు శుభారంభం కావాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పుష్కలమైన పంటలు పండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# పారా క్రీడాకారులకు 2% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

### పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 8:**
తెలంగాణ రాష్ట్రంలో పారా క్రీడాకారులకు జీవో నెం.74 ప్రకారం కల్పించాల్సిన 2 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు,జాతీయ స్థాయి పారా వాలీబాల్ క్రీడాకారుడు కుర్ర గోపి యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో పారా క్రీడాకారులకు ఇవ్వాల్సిన రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అంతర్జాతీయ, జాతీయ,రాష్ట్ర స్థాయిలలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగ క్రీడాకారులు ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.హైకోర్టు 2023లో స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్‌ను చేర్చి 2 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం విచారకరమన్నా రు.2025 నూతన క్రీడా విధానం అమల్లోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా పారా క్రీడాకారుల సంక్షేమంపై స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్నారు.ఇటీవల విడుదలైన ఏఈఈ ఉద్యోగ నోటిఫికేషన్‌లో పారా క్రీడాకారులకు తగిన ప్రాధాన్యం కల్పించకపోవడం అన్యాయమని పేర్కొంటూ, సంబంధిత నోటిఫికేషన్లను తక్షణమే నిలిపివేసి జీవో నెం.74 ప్రకారం సవరణలు చేయాలని కోరారు.అలాగే పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన అర్జున అవార్డు గ్రహీత జీవాంజి దీప్తికి ప్రకటించిన గ్రూప్-2 ఉద్యోగ నియామకాన్ని ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 నియామకాల్లో కూడా పారా క్రీడాకారులు నష్టపోయారని, నిలిపివేసిన ఒక పోస్టును పారా స్పోర్ట్స్ రిజర్వేషన్ కింద దివ్యాంగ క్రీడాకారులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెం.74 ప్రకారం 2 శాతం రిజర్వేషన్లను అమలు చేసి నష్టపోయిన పారా క్రీడాకారులకు న్యాయం చేయాలని,లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పారా క్రీడాకారులతో కలిసి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని కుర్ర గోపి యాదవ్ హెచ్చరించారు.

# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 08**
సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ గఫార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**జూన్ 20న జాతీయ లోక్ అదాలత్**

**రాజీ పడదగిన కేసుల్లో పరస్పర అవగాహనతో పరిష్కారం - జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో /జూన్ 8:**
ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ పిలుపునిచ్చారు. క్షణికావేశంలో జరిగిన తప్పిదాల వల్ల ఏర్పడిన వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.జిల్లాలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను పరస్పర సమ్మతితో పరిష్కరించుకునే అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ, వైవాహిక తగాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర అంశాల్లో ఇరువర్గాల అంగీకారంతో రాజీ కుదుర్చుకోవచ్చని తెలిపారు .జాతీయలోక్ అదాలత్ విజయవంతం కావడానికి పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించి అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన, సులభమైన, ఖర్చులేని న్యాయ పరిష్కారం లభిస్తుందని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### 26 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే . ఐపీఎస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 8**



నర్సాపూర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన రంగా కృష్ణ మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి మొక్కను అందజేశారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. ప్రజల విశ్వాసాన్ని పొందేల విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు.

# ప్రత్యేక సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి

**నేలకొండపల్లి జూన్ 8 మీడియా టుడే**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి చెప్పారు.సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు, పారిశుధ్యం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ, అరైవ్- అలైవ్, ఇందిరమ్మ ఇండ్లు, సంబంధిత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, తడి చెత్త, పొడి చెత్త, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వేరువేరుగా సేకరించి నిర్వీర్యం చేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని,వర్షంవచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని,బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాల అందజేత,స్వీకరణ, చనిపోయిన, డబుల్, షిఫ్టెడ్ ఓటర్ల తొలగింపు ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్- అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని చెప్పారు,గత సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహార పథకం కూడా అందించడం జరుగుతుందని, చెప్పారుజూనియర్ కళాశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్యం, విద్య, మహిళా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల తహసిల్దార్ల దృష్టికి తీసుకువెళ్లాలని ఆమె చెప్పారు. బాలికల సంరక్షణ కొరకు షీ టీం సభ్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలని, తెలిసిన వాళ్ళు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించినట్లు సమాచారం ఇస్తే వారిని డి-అడిక్షన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తితే 100 నెంబర్ కు డయల్ చేసి వెంటనే సమాచారం అందించడం ద్వారా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్. వ్యవసాయ విచారణ అధికారి అరవింద్. వివిధ శాఖల అధికారులు. గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జెర్రిపోతుల అంజని. మామిడి వెంకన్న. బొడ్డు బొందయ్య. కె.వి.రెడ్డి. ఏటుకూరి రామారావు. తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద రక్షణ చట్టం అమలు చారిత్రాత్మకం

### -ఖమ్మం కోర్టులో కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
న్యాయవాదుల భద్రత, వృత్తి గౌరవ పరిరక్షణకు కీలకమైన న్యాయవాద రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం ఖమ్మం జిల్లా కోర్టు ఆవరణలో ఖమ్మం కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. న్యాయవాదుల చిరకాల వాంఛగా ఉన్న ఈ చట్టం అమల్లోకి రావడం న్యాయ వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని పలువురు న్యాయవాదులు అభిప్రాయపడ్డారు కార్యక్రమానికి ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎడ్లపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం అవసరం చాలా కాలంగా ఉందని, ఆ అవసరాన్ని గుర్తించి న్యాయవాద రక్షణ చట్టం అమలు దిశగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనీయులని పేర్కొన్నారు. ఈ చట్టం న్యాయవాదులకు భద్రత కల్పించడమే కాకుండా న్యాయ వృత్తి గౌరవాన్ని మరింత పెంచుతుందని అన్నారు. అనంతరం పలువురు కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు మాట్లాడుతూ, ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని న్యాయవాదులందరి తరఫున తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు కర్లపూడి శ్రీనివాసరావు, బత్తుల బసవ పున్నయ్య, మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు, ఏజీపీ రత్నాకర్, హేమంత్, కేఎల్ఎన్ శాస్త్రి, మోజెస్ క్రిస్టఫర్, ఇమ్మడి లక్ష్మీనారాయణ ఎస్వీ రమణ, ఎస్.కె లతీఫ్ , శేషగిరి, మద్దెల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ గుప్తా, గురు కృష్ణ, కోటి, దానయ్య, శేఖర్, డోన్వన్ వెంకీయా, నరసింహారావు, రాకేష్ ,పాటు మహిళా న్యాయవాదులు జాలావతి, ఆవుల అనురాధ, పద్మావతి, దేవరకొండ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లో మొసలి పిల్లల కలకలం



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సదాశివపేట/ జూన్ 8:** సదాశివపేట మండలం మిరిగిరిపేట గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల వద్ద మొసలి పిల్లలు కనిపించడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. పొలాల్లో వ్యవసాయ పనులు చేస్తున్న రైతులు మొసలి పిల్లలను గుర్తించి భయభ్రాంతులకు గురయ్యారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్‌కు తెలియజేయగా ఆయన అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అటవీ శాఖ సిబ్బంది మొసలి పిల్లలను సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలించారు. దీంతో రైతులు, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. అడవి జంతువులు గ్రామ శివార్లలో కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో /జూన్ 8.**



ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులకు సంబంధించిన వివరాలను స్థానిక ఎస్‌హెచ్‌వోలతో ఫోన్‌లో మాట్లాడి తెలుసుకున్న ఎస్పీ, ప్రతి వినతిని నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మధ్యవర్తులను నమ్మకుండా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్మీ ఉద్యోగాలు సాధించిన యువకులకు ఘన సన్మానం

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08**



ఆర్మీ ఉద్యోగాలు సాధించిన యువకులకు అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మాన చేసారు అలయన్స్ క్లబ్ అధ్యక్షులు బండారి నరసయ్య మాట్లాడుతూ. పట్టుదల క్రమశిక్షణతో చదివి నమ్ముకున్న కస్టాన్ని వమ్ముచేయకుండా ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అన్న తమ్ముళ్ళు ఓదెల అనంద్ మరియు శివ వీరిద్దరూ పట్టుదలతో క్రమశిక్షణ తో చదివిన వీరు ఉద్యోగం పొందుటకు పేదరికం అడ్డుకాదు అని నిరూపించారు తల్లిదండ్రులు ఓదెల లక్ష్మణ్ అనిత రోజు కుట్టు మిషన్ తొక్కితే కానీ పూట గడవని కుటుంబం అలాంటి కుటుంబంలో జన్మించిన అన్న తమ్ముళ్లు చిన్నప్పటినుండి కష్టం అంటే ఏంటో కళ్ళారా చూస్తూ చదువులో రాణిస్తూనే ఈమధ్య నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే పట్టుదలనే నమ్ముకుని రేయింబవళ్లు కష్టపడి చదివి అగ్నివీర్ ఆర్మీ ఉద్యోగాలు సంపాదించడం ఆ కుటుంబానికి ఎంతో గర్వకారణం అని యువత చెడు మార్గం వైపు మత్తు గంజాయి. ఆన్లైన్ గేమ్స్ వైపు పయనించ కుండా ఉన్న సమయాన్ని చక్కగా ప్రణాళికతో చదువు. ఉద్యోగం కుటుంబం పై దృష్టి పెట్టి చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని. గ్రామ యువకులు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని కోరారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కునబోయిన బాలరాజు. కోశాధికారి సత్యనారాయణ గౌడ్, పిఆర్ఓ రాజ ఎల్లయ్య మీడియా సెల్ దయ్యాల సురేష్. పర్ష ఐలయ్య. కోహెడ భాస్కర్ గౌడ్. మొగిళ్ళ బాబు. అంతటి తిరుపతి. మహేష్ దినేష్. మేకల ఐలయ్య. సతీష్ రమణారెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఐటీఐలో నేషనల్ అప్రెంటిస్ మేళా విజయవంతం

- వంద మందికి పైగా అభ్యర్థుల హాజరు
- 34 మందికి అప్రెంటిస్ అవకాశాలు.
- ప్రముఖ కంపెనీల్లో ఎంపికైన ఐటీఐ విద్యార్థులు




**మణుగూరు ,జూన్ 08( మీడియా టుడే):** మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో సోమవారం నిర్వహించిన నేషనల్ అప్రెంటిస్ మేళా విజయవంతంగా జరిగినట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న నేషనల్ అప్రెంటిస్ మేళాకు పలు ప్రముఖ సంస్థలు హాజరై ఐటీఐ పూర్తి చేసిన యువతకు అప్రెంటిస్ అవకాశాలు కల్పించాయి. హైదరాబాద్‌కు చెందిన వీఎల్ఆర్ ఫెసిలిటేటర్స్, శక్తి హార్మోన్స్, వోహిత్ టర్బో, విజయవాడకు చెందిన ఎల్ అండ్ టీ అమరావతి, వీఎం బంజరకు చెందిన తాళ్లూరి టెక్స్‌టైల్స్, భద్రాచలానికి చెందిన ప్రథమ ఐటీసీ, మణుగూరుకు చెందిన చాతుర్య ఇంజనీరింగ్ వర్క్స్, ఏపీవై ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ సంస్థల ప్రతినిధులు మేళాలో పాల్గొని అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఈ అప్రెంటిస్ మేళాకు సుమారు 100 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారిలో 34 మందిని వివిధ కంపెనీల ప్రతినిధులు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు నేరుగా సంబంధిత కంపెనీలలో చేరాలని సూచించారు. అప్రెంటిస్ మేళాకు హాజరు కాలేకపోయిన ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు కూడా ప్రభుత్వ ఐటీఐని సంప్రదిస్తే ఆయా కంపెనీలకు పంపించే ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు పొందేందుకు అప్రెంటిస్‌షిప్ ఎంతో కీలకమని, ప్రతి ఐటీఐ విద్యార్థి తప్పనిసరిగా అప్రెంటిస్ పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్ జి. రవి, సూపరింటెండెంట్ జ్యోతిరాణి, సీనియర్ అసిస్టెంట్ సాధన, ఏటీవోలు జి.వి. కృష్ణారావు, ఎం. శ్రీనివాసరావు, ఎ. నరసయ్య, వేణుగోపాల్ నాయుడు, డి. మహేష్, కొమరం ధర్మయ్య, మాస్టర్ ట్రైనర్ పూర్ణచంద్రరావు, ఐటీఐ, ఏటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నియమించిన ఏరియా అభివృద్ధి పర్యవేక్షణ సమన్వయకర్తను వెంటనే తొలగించాలి



**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 8,మీడియా టుడే.** జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ మహిళా విభాగం నర్సంపేట పట్టణ మహిళా సమాఖ్యలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఏరియా అభివృద్ధి పర్యవేక్షణ సమన్వయకర్త (ఏడీఎంసీ) నియామకం చేపట్టారని ఆరోపిస్తూ, ఆ నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ సత్య శారదకు ప్రజా ఫిర్యాదుల విభాగంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ పదవిని రాజకీయ నామినేటెడ్ పదవిలా వ్యవహరించడం ఆశ్చర్యకరమని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో ప్రకటన, అర్హతలు, నియామక నిబంధనలను పక్కనపెట్టి రాజకీయంగా నియామకం చేపట్టారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు వర్తించే ప్రభుత్వ నిబంధనలు నర్సంపేటకు వర్తించవా? లేక ప్రత్యేకంగా వేరే నియమాలు అమలులో ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో జరిగిన ఏడీఎంసీల బదిలీలలో భాగంగా జనగామ నుంచి నర్సంపేటకు బదిలీపై వచ్చిన అధికారిని విధుల్లో చేరకుండా రాజకీయ ఒత్తిళ్లతో వెనక్కి పంపించడంపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. నిన్నటి వరకు తెలంగాణ జీవనోపాధి సమాఖ్య (టీఎల్ఎఫ్) అధ్యక్షురాలిగా పనిచేసిన వ్యక్తి, తన పదవీకాలంలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై సామాజిక తనిఖీ నిర్వహించకుండా, మహాసభ ఏర్పాటు చేయకుండా, కార్యవర్గ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా రాజీనామా చేసిన నేపథ్యంలో ఆమెను ఏ ప్రాతిపదికన ఏడీఎంసీగా నియమించారో సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా మరియు పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు, జిల్లా కలెక్టర్ ఈ అంశంపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పురపాలక శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి న్యాయపోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ దోమ్మటి రమ్య, 14వ వార్డు కౌన్సిలర్ భూస శిరీష, మహిళా నాయకురాలు వడ్లకొండ సరూపతో పాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : కవ్వంపల్లి

**-డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి విశేష ఆదరణ -42 మంది సమస్యలపై స్పందించిన కవ్వంపల్లి**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08 :** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం వే2న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా ఆలకించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 43 మంది ఫోన్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, విద్యుత్ సమస్యలు, పింఛన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులు, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ గోడును వినిపించారు. ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శ్రద్ధగా విని, వాటిపై సమగ్రంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, కొన్ని సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, ప్రజలు వెల్లడించిన అత్యవసర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత మండల స్థాయి అధికారులకు కూడా సమాచారం అందించి, త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పాటుపడుతూనే ఉంటానన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్టు డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గానికి పెద్ద ప్రాజెక్టులు మంజూరు చేయించినట్టు ఆయన తెలిపారు. తిమ్మాపూర్ మండలం యాదవుల పల్లిలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షిల్ స్కూల్ , బెజ్జంకి మండలానికి 100 కోట్లతో వ్యవసాయ కళాశాల, మానకొండూర్ లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు సాగుతున్నాయని చెప్పారు. ప్రధాన సమస్యగా మారిన గుండ్లపల్లి–కొత్తూర్ రోడ్ పనులు వేగవంతం, నిధుల మంజూరు విషయం ముఖ్యమంత్రి దృష్టికి ఇదివరకే తీసుకువచ్చినట్టు ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కు డిమాండ్ విపరీతంగా పెరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. బీఆర్ఎస్ పాలించిన పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకపోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేయడం వల్ల ఇందిరమ్మ ఇళ్ల కోసం అన్ని గ్రామాల నుంచి డిమాండ్ పెరిగిందని ఆయన వివరించారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతుంటే కొందరు వ్యక్తులు వాటికి ఆటంకాలు సృష్టిస్తుండటం వల్ల పనులు ముందుకు సాగడం లేదన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారధిని నిలిచిన వే2న్యూస్ యాజమాన్యాన్ని డాక్టర్ కవ్వంపల్లి అభినందించారు.

## ప్రభుత్వపాఠశాలలప్రాధాన్యతను వివరించండి

**ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచడమేలక్ష్యంగా ప్రచారం చేయాలి**

**జిల్లావిద్యాశాఖసీఎంవో ప్రవీణ్ కుమార్**



**నేలకొండపల్లి జూన్8 మీడియా టుడే ప్రతినిధి** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు, మౌలిక వసతులు, నాణ్యత ప్రమాణాలు, ఇతర ప్రాధాన్యతలను ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు వివరించాలని జిల్లా సీఎంఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యా యులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 3 నుండి 18 వరకు నిర్వహించునున్న బడిబాట కార్యక్రమంలో నేటి వరకు జరిగిన పని ఫలితాలపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యకు మరో 20 శాతం విద్యార్థుల నమోదును పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు సరైన అవగాహన, విశ్వాసం కల్పించడం ద్వారానే నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు,మౌలిక వసతుల కల్పనపై ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రతిభా సామర్థ్యాలను, పాఠశాలలలో నాణ్యతా ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తద్వారా వారిలో మెరుగైన ఫలితాలను సాధించేందుకు కృషి జరగాలని సూచించారు. బడిబాట కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించడం ద్వారా అనుకున్న ఫలితాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతోపనిచేయాలన్నారు. బడిబాట పట్ల ఎవరు నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు, వివిధ ప్రభుత్వపాఠశాలలప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా జూన్08(మీడియా టుడే)** ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.డి. సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం : జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్

చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదు దారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో అర్జిలు మొత్తం 188 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఎస్డిసి వరలక్ష్మి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం: సర్పంచ్

జగదేవ్‌పూర్ : జూన్ 8, (మీడియా టుడే )



జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ రాజు తెలిపారు. ఈ మేరకు బాలవికాస బృందంతో కలిసి ఆదర్శ గ్రామంగా పేరొందిన గంగాదేవిపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడి పారిశుధ్యం, పచ్చదనం, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. గంగాదేవిపల్లి తరహాలో తిమ్మాపూర్‌లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాను, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ శాఖ సూచనల పై అవగాహన

జగదేవపూర్: జూన్ 8, (మీడియా టుడే )



జగదేవ్‌పూర్ మండలంలోని బస్వాపూర్, వట్టిపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో మండల వ్యవసాయ అధికారి వసంతరావు రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని, వానాకాలంలో సన్న వరి రకాల సాగు చేపట్టాలని సూచించారు. అలాగే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజల పంటల సాగుపై దృష్టి పెట్టాలని తెలిపారు. పంట అవశేషాలను కాల్చవద్దని, సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి: ములుగు జిల్లా నమో యువ కాంక్లేవ్ కన్వీనర్ కత్తి హరీష్ గౌడ్ డిమాండ్

మల్లంపల్లి:జూన్ 08(మీడియా టుడే )



రాష్ట్రంలో పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ములుగు జిల్లా నమో యువ కాంక్లేవ్ కన్వీనర్ కత్తి హరీష్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా, గత విద్యాసంవత్సరాల నుండి నేటి వరకు సుమారు ?14 వేల కోట్ల బకాయిలు విడుదల కాకపోవడంతో లక్షలాది మంది పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులు తమ సర్టిఫికెట్లు పొందలేక ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని, అటు విద్యాసంస్థలు కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని పేర్కొన్నారు. విద్యపై పెట్టే ఖర్చును ప్రభుత్వం పెట్టుబడిగా భావించి, విద్యార్థుల మరియు విద్యాసంస్థల ఉద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా బకాయిలను వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన బీజేవైఎం (డీజేవీ) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - 154 దరఖాస్తుల స్వీకరణ



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయి.

**సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు

## అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ సమ్మర్ శిక్షణా శిబిరం ముగింపు

### - విద్యార్థులకు పురస్కారాల ప్రదానం - తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం



ఉప్పల్, జూన్ 8 (మీడియా టుడే ప్రతినిధి): అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామంత పూర్‌లోని వంశరాజ్ సంక్షేమ సంఘంలో గత నెల రోజులుగా నిర్వహించిన సమ్మర్ శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మన్నెమ్మ వంశరాజ్, చైర్మన్ ఇరుగజీవ తిరుపతయ్య వంశరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు కరాటే, స్పోకెన్ ఇంగ్లీష్, యోగా తదితర అంశాల్లో శిక్షణ అందించారు.శిబిరం ముగింపు సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. అలాగే తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించి కుటుంబ విలువలు, మాతాపితల పట్ల గౌరవ భావనను చాటిచెప్పారు .కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి మాట్లాడుతూ, పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీతో పాటు ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. ఇరుగజీవ తిరుపతయ్య చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు .అనంతరం ఆచార్య రమేష్ ఆధ్వర్యంలో పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, మురళీగౌడ్, చిటికెల కృష్ణయ్య, రాసని బాలస్వామి, పాయసం గోపాల్, చిన్నకృష్ణ, వెంకటయ్య, చందు, చిటికెల రామకృష్ణ, జి. వీరస్వామి, మల్లేష్, సురేష్, బాలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అరూరు సర్పంచ్ పై బూడిద మణేమ్మ ఆరోపణ

### ప్రెస్ మీట్ లో పాల్గొన్న సిపిఎం సిపిఐ నాయకులు



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 08 దళిత మహిళనైనా నాపై అరూర్ సర్పంచ్ సుక్క ముత్యాలు చేస్తున్న అరాచకాలను ప్రభుత్వ అధికారులు స్థానిక భువనగిరి ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అరికట్టాలని బూడిద మణెమ్మ సర్పంచ్ బాధితురాలు అధికారులను ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజు వలిగొండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుక్క ముత్యాలు గతంలో ఉపసర్పంచ్ గా ఉన్నప్పుడు నన్ను రెండు లక్షల రూపాయలు మొదట అడిగాడని నేను ఇవ్వకపోవడంతో చివరికి లక్ష రూపాయలైన ఇవ్వాలని డిమాండ్ చేశాడని నేను అడిగిన డబ్బులు ఇస్తే నీకు ప్లాటులో ఎలాంటి పంచాయతీ లేకుండా పరిష్కారం చేస్తానని చెప్పాడని నేను ఇవ్వకపోవడంతో నన్ను మానసిక వేదనకు గురి చేశాడని అయినా నేను అతనికి ఏ మాత్రం సహకరించకపోవడంతో నాపై కక్ష పెంచుకొని సర్పంచ్ గా గెలిచిన తర్వాత నా ప్లాటు సమస్యను పెద్దదిగా చేస్తూ అనేకమందితో నా ప్లాటుపై తప్పుడు దరఖాస్తులు పెట్టించాడని నేను ఎన్నిసార్లు పర్మిషన్ కోసం దరఖాస్తులు పెట్టుకున్న వాటిని రాకుండా అడ్డుకోవడం గత నాలుగు రోజుల క్రితం నా ఇంటిపై దాడి చేసి నా యొక్క ఇంటి స్థలంలో ఉన్న నీటి ట్యాంకు మరియు విద్యుత్ కలెక్షన్ నల్ల కలెక్షన్ లాంటివి తొలగించి నన్ను అంధకారంలో ఉండే విధంగా తీవ్రమైన మానసిక ఇబ్బందులు గురి చేస్తున్నాడని ఇప్పటికైనా స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా స్థాయి అధికారులు స్పందించి అతడు నాపై చేస్తున్న అరాచకాలను నిలిపివేసే విధంగా తగు చర్యలు తీసుకొని నాకు ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇప్పించాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ మహిళ సంఘం భవన నిర్మాణం మునుగు పేరుతో మహిళల్ని రెచ్చగొడుతూ సర్పంచ్ చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యత గల సర్పంచ్ పదవిలో ఉంటూ విచక్షణ కోల్పోయి వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలని సమాజం పట్ల వృత్తుల పట్ల, అధికారుల పట్ల గౌరవం లేకుండా స్థానిక ఎస్సై, మరియు ఎంపీడీవో లను ఉద్దేశిస్తూ మాట్లాడటం దుర్మార్గమని చూస్తే ఆయనకున్న విజ్ఞత మరియు తొందరపాటును తెలియజేస్తున్నాయన్నారు సిపిఎం పార్టీగా లేదా సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ఎక్కడ ఎవరి వద్ద ఇంటి ప్లాట్ల విషయంలో కానీ, భూముల విషయంలో కానీ పంచాయతీలు పెట్టి డబ్బులు వసూలు చేసే చరిత్ర మాకు లేదని ఒకవేళ ఎవరైనా అలా ఇబ్బందులు పెడితే వారిని తీసుకొని ముందుకు రావాలని తప్పుడు పనికిమాలిన మాటలు మాట్లాడితే సహించేది లేదని నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని హెచ్చరించారు. ఆరూర్ గ్రామంలో బీసీ కాలనీలో ఉన్న మహిళలు వాస్తవాలను తెలుసుకోవాలని మహిళా సంఘం భవన నిర్మాణానికి సిపిఎం కానీ సిపిఐ నాయకులు కానీ అడ్డంకి కాదని వాస్తవాలు తెలియకుండా అవాస్తవాలను వాస్తవాలుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్న సర్పంచ్ తప్పుడు ప్రచారాన్ని అర్థం చేసుకోవాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ సర్పంచ్ బాధ్యతతో హుందాతనంతో వ్యవహరించాలని మహిళ పై అగౌరవంగా మాట్లాడటం సబబు కాదని సమస్య పరిష్కరించాలని ధోరణి ఉండాలని సమస్యను పెద్దదిగా చేస్తూ కొత్త సమస్యలు సర్పంచ్ గా ఉన్న వ్యక్తి సృష్టించడం మంచిది కాదని గ్రామ అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని ఇప్పటికైనా సర్పంచ్ సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఐ జిల్లా నాయకులు పోలేపాక యాదయ్య,తెలంగాణ ఉద్యమ కారుల పోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కేవీపీస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం,సిపిఎం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, దొడ్డి బిక్షపతి, బూడిద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బండారుపల్లి వార్డు సభ విజయవంతం

### ప్రజాపాలన తోనే గ్రామ వికాసం - హాజరైన చైర్మన్ బానోత్ రవిచందర్, చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, కమిషనర్ జలగం సంపత్

### కాంగ్రెస్ ప్రభుత్వ ప్రగతి పనులపై బండారుపల్లి ప్రజల హర్షధ్వానాలుములు - ములుగు మున్సిపాలిటీ



బండారుపల్లి జూన్08(మీడియా టుడే) ప్రజల వద్దకే పాలనను చేర్చి, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '?ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లిలో వార్డు సభ ఘనంగా నిర్వహించబడింది. స్థానిక ప్రజల భాగస్వామ్యంతో జరిగిన ఈ సభకు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మున్సిపల్ మొదటి చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ జనగం సంపత్, స్థానిక వార్డు కౌన్సిలర్ మరియు ములుగు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అభివృద్ధి ప్రణాళికలపై ప్రజాప్రతినిధులు, అధికారుల దిశానిర్దేశంఈ సభలో మున్సిపల్ కమిషనర్ జనగం సంపత్ మరియు చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ద్వారా బండారుపల్లి వార్డులోని ప్రతి సందులోనూ పారిశుధ్యం, మురుగునీటి పారుదల (డ్రైనేజీ), వీధి దీపాలు, తాగునీరు వంటి మౌలిక వసతులను అత్యంత వేగంగా మెరుగుపరుస్తున్నట్లు వివరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ యువత విద్య, ఉపాధి రంగాలలో రాణించేలా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా పారదర్శకంగా సర్కార్ పనిచేస్తోందని స్పష్టం చేశారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు సంపూర్ణ సహకారం ఉంటుందని ములుగు ఎస్ఐ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మారిన బండారుపల్లి ముఖచిత్రంఈ వార్డు సభ వేదికగా స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో బండారుపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తమ ప్రాంతంలో మునుపెన్నడూ లేని విధంగా అత్యద్భుతమైన అభివృద్ధి జరిగిందని కొనియాడారు.సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా ప్రజల చెంతకు చేరుతోందని, ప్రజాప్రతినిధులు-అధికారులు స్వయంగా తమ ముందుకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకోవడం అభినందనీయమని ప్రజలు సంతోషం వెలిబుచ్చారు.ఈ సభలో వార్డు నాయకులు, మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీడియా టుడే కథనానికి అద్భుత స్పందన

### బండారుపల్లి ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ చైర్మన్, గ్రంథాలయ చైర్మన్, కమిషనర్ మరియు కౌన్సిలర్ల తక్షణ చొరవ- ములుగు మున్సిపాలిటీ





బండారుపల్లి జూన్08 (మీడియా టుడే) ప్రజా శ్రేయస్సే పరమావధిగా, ప్రజా సమస్యల పట్ల ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఎంత సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారో నిరూపించే మరో అద్భుతమైన సంఘటన బండారుపల్లిలో చోటుచేసుకుంది. స్థానిక పరిసరాల సమస్యలపై 'మీడియా టుడే' ప్రచురించిన ప్రత్యేక వార్తా కథనానికి మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి గారు, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ గారు, ములుగు మున్సిపల్ కమిషనర్ గారు మరియు నలుగురు వార్డు కౌన్సిలర్లు తక్షణమే స్పందించి తమ ఉదారతను, ప్రజా సేవాతత్పరతను చాటుకున్నారు.క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారుల సంయుక్త పర్యటనవార్త వెలువడిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, మున్సిపల్ చైర్మన్, గ్రంథాలయ చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ గారితో కలిసి నలుగురు వార్డు కౌన్సిలర్లు స్వయంగా బండారుపల్లి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అందరూ కలిసి అంగుళం అంగుళం పరిశీలించి, సమస్య తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా నాయకులు, అధికారులు అంతా గుంపుగా నేరుగా ప్రజల వద్దకు వచ్చి సమస్యను తెలుసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తక్షణ యాక్షన్ ప్లాన్ -- కమిషనర్ మరియు కౌన్సిలర్ల శ్రద్ధపరిశీలన అనంతరం మున్సిపల్ కమిషనర్ గారు స్పందిస్తూ, సమస్య తీవ్రతను బట్టి తక్షణమే పనులు ప్రారంభించాలని సంబంధిత మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక కౌన్సిలర్లు కూడా తమ పరిధిలోని వార్డులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల పనులను నిరంతరం పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు.మీడియా, ప్రజలకు ప్రత్యేక అభినందనలుఈ సందర్భంగా చైర్మన్లు, కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మీడియా పోషిస్తున్న పాత్రను అభినందించారు."ఈ సమస్య మా దృష్టికి రాగానే ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు మరియు మున్సిపల్ యంత్రాంగం ఉమ్మడిగా స్పందించాం. ప్రజా సమస్యను బాధ్యతగా మా ముందుకు తెచ్చినందుకు మీడియాకు, స్వయంగా రంగంలోకి దిగి, పరిష్కారం వైపు అడుగులు వేయడంపై బండారుపల్లి ప్రజలు మా ప్రత్యేక కృతజ్ఞతలు. అందరి సహకారంతో త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం.. మున్సిపల్ చైర్మన్, గ్రంథాలయ చైర్మన్, కమిషనర్ మరియు కౌన్సిలర్లుప్రజల్లో వెల్లువెత్తిన హర్షాతిరేకాలుసమస్యను గుర్తించిన వెంటనే మున్సిపల్ చైర్మన్, గ్రంథాలయ చైర్మన్, కమిషనర్‌తో పాటు నలుగురు వార్డు కౌన్సిలర్లు సైతం స్వయంగా రంగంలోకి దిగి, పరిష్కారం వైపు అడుగులు వేయడంపై బండారుపల్లి ప్రజలు పూర్తి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంత వేగంగా, సమష్టిగా స్పందించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు స్థానిక ప్రజలు మరియు మేధావులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో చేస్తున్న ఇలాంటి ప్రజాహిత పనులు ప్రతి ఒక్కరి గుండెలను తాకుతున్నాయి.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం అందించాలి

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా జూన్08(మీడియా టుడే)** ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు అందించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 64 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 20, పెన్షన్లకు 17, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్ రావు, డీఆర్ఓ రవి కుమార్, ఆర్డీఓ కృష్ణవేణి, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ నగర్ లో ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల యాక్షన్ ప్లాన్



**మిర్యాలగూడ, జూన్ 8 (మీడియా టుడే):** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చైర్ పర్సన్ సుధా బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ ఆదేశాలతో ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా 9వ వార్డు ప్రకాష్ నగర్ లో సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి చెట్లు నాటడం, తడి, పొడి చెత్త వేరు చేయడం, ఇంకుడు గుంతల నిర్మాణం, వార్డు శానిటేషన్ విషయంలో మహిళలకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 9వ వార్డు ప్రకాష్ నగర్ కౌన్సిలర్ అవుట శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆర్పీలు, పొదుపు సంఘం అధ్యక్షురాలు అవుట ధనలక్ష్మి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన కొర్రమీను, ఆదరణ తగ్గని ఇతర చేపలు





**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 8** మృగశిర కార్తె ప్రారంభం కావడంతో తెలుగు రాష్ట్రాలలో చేపలు తినడానికి జనాలు ఎక్కువ మక్కువ చూపుతారు. దీని కారణంగా సోమవారం నాడు మెదక్ పట్టణం నందు కొర్రమీను సుమారు 600 నుండి 800 రూపాయల వరకు కిలో అమ్మకం జరిగింది. అలాగే రవ్వ, బొచ్చ చేపలు కూడా 250 రూపాయల వరకు అమ్ముడయ్యాయి అయినా జనాలు కొనుక్కోవడానికి బారులు తీరారు.

## టీఎస్ఆర్టీసీ ఉద్యోగాల పేరుతో రూ.21 లక్షల టోకరా

### - 48 మంది నిరుద్యోగులను మోసం చేసిన నిందితుడు అరెస్ట్

### మరో ఇద్దరు పరారీలో



**ఉప్పల్, జూన్ 8 (మీడియా టుడే ప్రతినిధి):** టీఎస్ఆర్టీసీలో డ్రైవర్, కండక్టర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగ యువత, మహిళలను నమ్మించి రూ.21 లక్షలకు పైగా వసూలు చేసిన వ్యక్తిని నాచారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మోసంలో ఇప్పటివరకు 48 మంది బాధితులను గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం.. నాచారం బాబానగర్ ప్రాంతంలో కార్యాలయం నిర్వహించిన వడ్లూరి రాజశేఖర్ అనే వ్యక్తి, టీఎస్ఆర్టీసీ అధికారులతో తనకు పరిచయాలు ఉన్నాయని చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురి నుంచి నగదు, బ్యాంకు బదిలీలు, యూపీఐ లావాదేవీల రూపంలో డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలింది.వడ్లకొండ వినయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా, 2025 అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్యకాలంలో ఈ మోసం జరిగినట్లు గుర్తించారు. బాధితుల నుంచి సేకరించిన సుమారు రూ.21.35 లక్షలను నిందితుడు తన సహచరులు, కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల ద్వారా బదిలీ చేసినట్లు బ్యాంకు రికార్డుల్లో వెల్లడైంది.ఈ కేసులో ప్రధాన నిందితుడు వడ్లూరి రాజశేఖర్‌ను జూన్ 7న అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. కాగా, గుండ్లపల్లి ప్రవీణ్ కుమార్, నరేష్ అనే మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.ఈ వ్యవహారంలో మరికొందరు బాధితులు ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. టీఎస్ఆర్టీసీ లేదా ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల పేరుతో డబ్బులు చెల్లించి మోసపోయిన వారు నాచారం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కేసు దర్యాప్తును నాచారం పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ బి. వెంకటయ్య పర్యవేక్షిస్తున్నారు.

# జిల్లాలో 95 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

### చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు - అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 8** మెదక్ జిల్లా వ్యాప్తంగా 82,251 మంది రైతుల నుంచి 3,80,358 .240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,65,394 మంది రైతులకు 694,32 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తిజిల్లా వ్యాప్తంగా 268 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సోమవారం నాడు క్యాంప్ ఆఫీస్ నుండి గూగుల్ మీట్ సమావేశం నిర్వహించి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాల్లోని సిబ్బంది, వాహనాలు, హమాలీనీ ధాన్యం కొనుగోళ్లు నడుస్తున్న కేంద్రాల్లో ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు.అధికారులు అప్రమత్తంగా ఉండి త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,సివిల్ సప్లై శాఖఅధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు,ఆర్డీవోలు, తహశీల్దార్లు,ధాన్యం సేకరణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజమల్లు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 8 :** ఆర్మూర్ పట్టణ పరిధిలోని పిప్రి గ్రామంలో రాజమల్లు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, అనంతరం ఆయన మాట్లాడుతూ హిందువులంతా ఏకం కాకపోతే పిప్రి మరో కాశ్మీర్ అవుతుందని పదివేల హిందూ కుటుంబాలు ఉన్న పిప్రి లో ఒక ముస్లిం ఇంత అరాచకానికి దిగడం మరో కాశ్మీర్ అవడానికి నిదర్శమని అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో గత రెండు రోజుల క్రితం అప్పు ఇచ్చి తిరిగి అడిగినందుకు రాజమల్లు ఇల్లుని నిప్పు పెట్టి దగ్ధం చేసిన సంఘటన జరగడంతో ఈ విషయం తెలుసుకున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పిప్రి గ్రామానికి వెళ్లి ఇల్లును పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి హిందువులకు మగతనం ఉందా లేదా లేక నపుంసకులు అయ్యారా హిందువులు డబ్బు బంగారం బంగ్లాలు కులం కుంపట్లు పెట్టుకుంటూ రోజులు గడుపుతున్నారనీ మనపై ప్రయోగం చేశారాని ఇది అంతర్జాతీయ కుట్ర అని ఆరోపించారు. దీని వెనకాల పెద్దల హస్తం ఉందని ఆర్మూర్ నియోజకవర్గంలో హిందువుల ఐక్యత పెరుగుతుంటే చూసి ఓర్వలేక కొన్ని శక్తులు ఇలాంటి కుట్రలకు పాల్పడుతుం న్నారని అన్నారు. పదివేల కుటుంబాలు ఉన్న గ్రామంలో ఒక తీవ్రవాది అంతర్జాతీయ సంస్థలతో సంబంధం ఉన్న ముస్లిం వ్యక్తి ఇంట్లో కుటుంబం మొత్తం ఉండగా ఇంట్లోకి పెట్రోల్ తీసుకువచ్చి పెట్రోల్ పోసి కుటుంబాన్ని మొత్తం హత్య చేయాలని కుట్ర చేశాడని ఇలాంటి వ్యక్తులకు ఉరి తీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బాధితులకి రెండు రోజుల్లో కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని న్యాయం జరగాలని లేకుంటే నిజామాబాద్ జిల్లాలో ఉన్న హిందువులంతా కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాన్ని సొంత భవనంలోకి మార్చాలి

### ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి - మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ

**మెదక్ జిల్లా కౌడిపల్లి //మీడియా టుడే జూన్ 8** కౌడిపల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాన్ని వెంటనే సొంత భవనంలోకి మార్చాలని కౌడిపల్లి సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కౌడిపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న గ్రంథాలయ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, దీంతో గ్రంథాలయాన్ని వినియోగించే విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవనం శిథిలావస్థలో ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని . ఇది పాఠకులకు శ్రేయస్కరం కాదనిదాదాపు 15 సంవత్సరాల క్రితం మండల కార్యాలయ ఆవరణలో గ్రంథాలయం కోసం నిర్మించిన సొంత భవనం , భవనంలోకి గ్రంథాలయాన్ని వెంటనే తరలించాలని కోరారు. గ్రంథాలయం మార్పుతో కౌడిపల్లి మాత్రమే కాకుండా పరిసర గ్రామాల విద్యార్థులు, యువత, పాఠకులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

అధికారులు ఈ సమస్యను ప్రత్యేకంగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకుని గ్రంథాలయాన్ని సొంత భవనంలోకి మార్చాలని కృష్ణ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాడ శ్రీనివాస్ గుప్తా వార్డ్ మెంబర్ దేవేందర్ తో పాటు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం వెంటనే తరలించాలి

### కొనుగోళ్లలో వేగం పెంచాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### వేములవాడ రూరల్ మండలం లింగంపల్లిలో కొనుగోలు కేంద్రంలో పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08** కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు

ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? ఎంత తరలించారో ఆరా తీశారు. ఈ సందర్భంగా వర్షానికి ధాన్యం తడువగా, జిల్లా కలెక్టర్ తేమ యంత్రంతో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తో వెంటనే మాట్లాడి.. లారీలు సమకూర్చాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోళ్లలో వేగం పెంచాలని, వెంట వెంటనే ధాన్యం తరలించాలని సూచించారు. కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు పంపాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం నిలువలకు అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, తహసీల్దార్ అబూబాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో ఘనంగా చేప ప్రసాదం పంపిణీ



**నారాయణఖేడ్, జూన్ 8:** నారాయణఖేడ్ మండలంలోని నిజాంపేట గ్రామంలో సోమవారం చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.ఈ సందర్భంగా నిర్వాహకుడు తడకంటి పర్వ గౌడ్ మాట్లాడుతూ, తమ పూర్వీకుల కాలం నుంచి చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చేప ప్రసాదం తీసుకోవడం వల్ల దగ్గు, ఉబ్బసం, అస్తమా వంటి శ్వాస సంబంధిత సమస్యలకు ఉపశమనం లభిస్తుందని ప్రజల విశ్వాసమని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఈ కార్యక్రమానికి దాదాపు వెయ్యి మందికి పైగా హాజరవుతారని చెప్పారు.చేప ప్రసాదం తీసుకున్న వారు కొద్ది రోజుల పాటు పులుపు, తీపి పదార్థాలను తక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. ఈ ప్రసాదం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో లింగ గౌడ్, శంకర్ గౌడ్, నాగరాజ్ గౌడ్, వెంకట్ గౌడ్, సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త

### నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### డిసిపి సి.శిరీష రాఘవేంద్ర

### ఎస్ బి పల్లిలో సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ



**కొత్తూర్ జూన్ 08 (షాద్‌నగర్ నియోజకవర్గం)** గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిసిపి సి.శిరీష రాఘవేంద్ర అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యచరణలో భాగంగా సోమవారం కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి లో సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభకు ముఖ్యఅతిథిగా డిసిపి సి.శిరీష రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి శిరీష రాఘవేంద్ర మాట్లాడుతూ..నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె అన్నారు.గ్రామాల్లో చోరీలు జరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు.బంధువుల ఇళ్లకు, శుభకార్యాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. వాహనాలు నడిపేవారు రోడ్డు నిబంధనలు పాటించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నరసయ్య, డిప్యూటీ తాసిల్దార్ జంగయ్య, ఉప సర్పంచ్ గణేష్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ సారంగాపూర్ లో గెస్ట్ లెక్చరర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**జగిత్యాల మీడియా టుడే జూన్ 8**

సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2026- 27 కి గాను ఇంటర్ నర్సింగ్ సబ్జెక్టు బోధించుటకు పి జి సి ర్ టి "గెస్ట్ లెక్చరర్" నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ వా. వీణ తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో జూన్ 12వ తేదీ సాయంత్రం 4.30 గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలి చీబతీంఅఅస్త్ర సబ్జెక్టు బోధించుటకు బిఎస్సి నర్సింగ్ ఉత్తీర్ణులై బోధనా అనుభవశీ ఉన్న వాళ్ళకి ప్రాధాన్యత ఇవ్వబడును

## ఘనంగాపూర్వ విద్యార్థులఆత్మీయ సమ్మేళనం

### మృతిచెందినమిత్రులకుఘననివాళులర్పించిన పూర్వ విద్యార్థులు




**మీడియా టుడే**
**కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి**
**జూన్ 08**

ఊరుకొండ మండలం పరిధిలోని మాదారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 2000-2001 సంవత్సరంలోపదవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనకార్యక్రమాన్ని శుభం ఫంక్షన్ హాల్ లో ఘనంగానిర్వహించుకున్నారు. ఆనాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుల సేవలనుస్మరించుకున్నారు.25,సంవత్సరాలతర్వాత ఒకచోట కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజుల నుగుర్తు చేసుకుంటూ ఆనందంవ్యక్తంచేశారు.ఆ రోజుల్లోఒకచోటచదువుకున్న నేడుఎక్కడెక్కడో స్థిరపడ్డఅందరం కలిసిమెలిసిఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుంటూ ,నిజమైన పేదవారికితోచిన ఆర్థిక సాయం అందిస్తూ చేయూతనివ్వాలని పలువురుఆకాంక్షించారు. చనిపోయిన మిత్రుల గుర్తింపులను స్మరించుకుంటూ,వారి ఆత్మలకు శాంతి కలగాలనిమౌనంపాటించారు.ఈ కార్యక్రమంలో కుంబర్తి రామకృష్ణ,ఎండి ఖాజా మైనుద్దీన్, ప్రేమ్చందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,నరేందర్ గౌడ్,రమేష్ గౌడ్, బాలస్వామి,లాలయ్య గౌడ్,నాగార్జున,భాస్కర్, శ్రీనివాసులు,జి భాస్కర్,రహమత్ ఖాన్,అబ్దుల్ కాజా, కాజా,రమేష్,రాజేందర్ గౌడ్,చెన్నయ్య,నరసింహారెడ్డి, కొమ్ము శ్రీను,జగన్మోహన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, గోవర్ధన్,రాఘవేందర్, కొండలయ్య,గోపాలకృష్ణ, మధుసూదన్గౌడ ్,శ్రీదేవి,భూదేవి, సరిత,పారిజాత, తస్లీమ్ ,సంతోష,ే ణుక, మంజుల ,రజిత,సునీత, పూర్వవిద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు

**వ్యవసాయ సంచాలకులు వాణిశ్రీ**

**స్టాక్ బోర్డు తప్పనిసరి తెలుగులోనే రాయాలి**



మీడియా టుడే ఎర్రుపాలెం: విత్తనం అమ్మే డీలర్లు తప్పనిసరిగా ఇన్వాయిస్లు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు వాణిశ్రీ స్పష్టం చేశారు. సోమవారం ఎర్రుపాలెం మండలంలోని విత్తన దుకాణాలను వ్యవసాయ సంచాలకులు మండల ప్రత్యేక అధికారి వాణిశ్రీ, సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎర్రుపాలెం ఏవో సాయి శివ మరియు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ తో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో ప్రతి దుకాణంలో స్టాక్ బోర్డు తప్పనిసరిగా తెలుగులో రాయాలని హెచ్ టి ( గడ్డి మందు తట్టుకునేది)కాటన్ నిషేధించబడిందని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన తీసుకుంటామన్నారు. గ్రామాల్లో రాత్రిపూట ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం అందినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారికి గాని పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు. ఎటువంటి సమాచారం వచ్చిన వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న పోలీసు వారికి గాని సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. మండలంలో 13550 పత్తి విత్తనాల ప్యాకెట్స్ మరియు 15252 మిరప విత్తనాల ప్యాకెట్లు అలాగే వరి,మొక్క జొన్న విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## సమాజ శ్రేయస్సుకు సహకరించడం గర్వకారణం

**విశ్రాంత ఉపాధ్యాయుడిని ప్రశంసించిన జిల్లా కలెక్టర్**

**పీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.2 లక్షల డీడీ అందజేసిన కాంతారెడ్డి.**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి. ( జూన్ 8 )**



నిస్వార్థంగా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే విశ్రాంత ఉపాధ్యాయుడు కాంతారెడ్డి లాంటి వ్యక్తులు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.వడ్డేపల్లి మండలం కోయిలదిన్నె గ్రామానికి చెందిన రైతు, విశ్రాంత ఉపాధ్యాయుడు గోరంట్ల కాంతారెడ్డి సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు పీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.2 లక్షల విలువైన డీడీ ను అందజేశారు. ఈయన గతంలోనూ సీఎం, పీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు పలు ప్రభుత్వ సంస్థలకు తన సహకారాన్ని అందించారు. కాంతారెడ్డి తన ఉపాధ్యాయ పదవి విరమణ అనంతరం కూడా ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా జమ్మిచేడు, ఇర్కిచేడ్, కొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో గణితమును బోధించడం జరిగింది. ప్రస్తుతం వ్యవసాయం చేస్తూనే ఎర్రవల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు సబ్జెక్టును బోధిస్తున్నారు. కాంతారెడ్డి లాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని, ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలుస్తారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# డాక్టర్‌గా ఎదిగిన సాయి సుధీక్షిత

**అండగా నిలిచిన సేవా స్ఫూర్తి అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్**

**నీట్ ర్యాంకర్‌కు నెలకు రూ.2000 ప్యాకెట్ మనీ। చదువు పూర్తయ్యే వరకు తోడున్న ఫౌండేషన్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 08: (మీడియా టుడే )**

చదువులమ్మ కటాక్షంతో నీట్‌లో మంచి ర్యాంక్ సాధించినా, ఆర్థిక ఇబ్బందులతో మూగబోయిన విద్యార్థిని జీవితంలో వెలుగు నింపిన వ్యక్తిగా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ నిలిచారు. ఆయన అండతో ఎంబీబీఎస్ విద్యార్థిని సాయి సుధీక్షిత తన చదువును విజయవంతంగా పూర్తి చేసింది. సోషల్ మీడియా ద్వారా తండ్రి గద్దల అనిల్ కుమార్ చేసిన విజ్ఞప్తికి స్పందించిన మడిపెల్లి మల్లేష్, సాయి సుధీక్షిత కుటుంబాన్ని కలిశారు. ఎంబీబీఎస్ పూర్తయ్యేంత వరకు ప్రతి నెలా ప్యాకెట్ మనీగా రూ.2000 అందించేందుకు మాట ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ గత కొంతకాలంగా ప్రతి నెల 7వ తేదీలోపు చెక్కు అందించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చివరి నెల రూ.2000 చెక్కును మడిపెల్లి మల్లేష్ సాయి సుధీక్షిత కుటుంబానికి అందజేశారు. దీంతో సాయి సుధీక్షిత ఎంబీబీఎస్ చదువు పూర్తి చేసి మంచి ఫలితాలు సాధించి డాక్టర్‌గా అర్హత సాధించింది. ఈ సందర్భంగాసేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ... "ప్రతిభకు ఆర్థికం అడ్డురాకూడదన్నదే మా సిద్ధాంతం. సాయి సుధీక్షిత లాంటి పేద, మధ్యతరగతి విద్యార్థుల కలను నెరవేర్చడం మా బాధ్యత. నేడు ఆమె డాక్టర్‌గా ఎదిగి ప్రజలకు సేవ చేయబోతుండటం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఎప్పుడూ చదువుకునే పిల్లలకు అండగా ఉంటుంది" అని అన్నారు. సాయి సుధీక్షిత ఆనందంగా మాట్లాడుతూ... "నీట్ ర్యాంక్ వచ్చినా డబ్బు లేక చదువు ఆపేస్తానేమోనని భయపడ్డాను. ఆ క్లిష్ట సమయంలో మడిపెల్లి మల్లేష్ సార్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ నా చదువుకు తోడుగా నిలిచారు. ప్రతి నెలా వచ్చే రూ.2000 నాకు ఎంతో ధైర్యం ఇచ్చింది. నేను మంచి డాక్టర్‌గా ఎదిగి పేద రోగులకు ఉచితంగా సేవ చేసి వారి రుణం తీర్చుకుంటాను" అని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గద్దల అనిల్ కుమార్ మాట్లాడుతూ... "మా అమ్మాయి చదువు కోసం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ చేసిన సహాయం మరువలేనిది. మడిపెల్లి మల్లేష్ దేవుడిలా ఆదుకున్నారు. మా అమ్మాయి డాక్టర్ కావడానికి ఆయనే కారణం" అని భావోద్వేగంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన భీమేశ్వరాలయం

**ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈవో రమాదేవి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన సోమవారం కావడం, మరోవైపు వేసవి సెలవులు ముగుస్తుండటంతో ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ముందుగా భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, అనంతరం కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో రుద్రాభిషేకం, అన్నపూజలు, నిత్య కళ్యాణం, చండీ హోమం, సత్యనారాయణ వ్రతం, మహాలింగార్చన వంటి వివిధ రకాల ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకున్నారు.గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఆలయ ఈవో రమాదేవి స్వయంగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోకుండా తక్షణమే క్లీన్ చేయించారు. దోమలు, ఈగలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ చల్లించి, ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా నీటితో కడిగించారు.అదేవిధంగా కోడె మొక్కుల లైన్లు, ఉచిత దర్శనం, శీఘ్ర, అతి శీఘ్ర దర్శన క్యూలైన్లను స్వయంగా పరిశీలించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూశారు. వర్షం పడుతున్నప్పటికీ భక్తులకు సురక్షితమైన త్రాగునీరు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. వేసవి ముగింపు, వర్షాల ప్రభావం ఉన్నప్పటికీ భక్తుల సౌకర్యార్థం ఆలయ సిబ్బందిని ఈవో నిరంతరం అలర్ట్ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన లో ఈవో రమాదేవి వెంట డిఇఓ భాస్కర్ శర్మ, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి కంటే అవినీతి, అక్రమాలు

# అధికార దుర్వినియోగం పెరిగిపోయాయని ఆరోపించారు

**సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్**

**కోదాడ, జూన్ 08 (మీడియా టుడే)-:**



మున్సిపల్ కార్యాలయాన్ని మరోచోటకు తరలించేందుకు ప్రజాధనం నుంచి రూ.25 లక్షలు ఖర్చు చేయడం వెనుక ఉన్న అవసరం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అలాగే కోదాడ పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనుల కోసం ఎలాంటి టెండర్ ప్రక్రియ నిర్వహించకుండా రూ.50 లక్షలు ఖర్చు చేయడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. మున్సిపాలిటీలో జరిగే ఖర్చుల్లో పారదర్శకత లేకపోవడంతో పాటు సమావేశాల నిర్వహణలో కూడా అధిక మొత్తాలను బిల్లుల రూపంలో చూపిస్తున్నారని ఆరోపించారు. సమావేశాల్లో సమోసాల ఖర్చులకే రూ.40 వేల వరకు చెల్లించడం విడ్డూరంగా ఉందన్నారు.పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా వాటిని కాపాడాల్సిన అధికారులు మౌనంగా ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా కోదాడ పెద్ద చెరువు పరిధిలో ఆక్రమణలు పెరుగుతున్నప్పటికీ వాటిని అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదన్నారు. ప్రజల ఆస్తులను, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ వారు తమ విధులను నిర్వర్తించడం లేదని విమర్శించారు.అక్రమ ఇసుక రవాణా నియంత్రణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అలాగే చెరువుల నుంచి మట్టిని కాంట్రాక్టర్లు యథేచ్ఛగా తరలిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ అక్రమాలన్నీ అధికారుల, ప్రజాప్రతినిధుల మౌన సహకారం తోనే కొనసాగుతున్నాయని ఆరోపించారు.నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు కేవలం శంకుస్థాపనలకే పరిమితమవుతు న్నాయని, పనుల అమలు, నాణ్యత, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై ఎలాంటి పర్యవేక్షణ లేదన్నారు. ప్రజలకు ఉపయోగపడే స్థిరమైన అభివృద్ధి కంటే ప్రచార కార్యక్రమాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు.రెవెన్యూ శాఖ పనితీరుపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్డీఓ తన అధికార బాధ్యతలను పక్కనపెట్టి స్థానిక ఎమ్మెల్యేకు ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా పనిచేయాలని సూచించారు.పోలీసు శాఖ పనితీరుపై కూడా మాజీ ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు. కోదాడ పట్టణంలో దొంగతనాలు, హత్యలు వంటి నేరాలు జరుగుతున్నప్పటికీ పోలీసులు వాటి నివారణ, దర్యాప్తుపై తగిన దృష్టి సారించడం లేదన్నారు. ప్రజల భద్రతను కాపాడాల్సిన పోలీసు వ్యవస్థ లంచగొండిగా పనిచేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా కోదాడ టౌన్ సీఐ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీకి బానిసలా పనిచేస్తున్నారని విమర్శించారు. చట్టాన్ని సమానంగా అమలు చేయాల్సిన పోలీసు వ్యవస్థ రాజకీయ పక్షపాతానికి దూరంగా ఉండాలని సూచించారు.మున్సిపాలిటీలో ఉద్యోగాల నియామకాల విషయంలో కూడా అవకతవకలు చోటుచేసుకున్నాయని, లస్కర్ పోస్టుల కోసం రూ.3 లక్షల వరకు వసూలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కోదాడ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కంచె చేను మేసేవిధంగా వ్యవహరిస్తుందని ముడుపులకు అలవాటు పడి కోదాడను అవినీతి మాయం చేశారని, కావున కోదాడలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల నిర్లక్ష్యం, పోలీసు మరియు అధికార యంత్రాంగాల వైఫల్యాలపై స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని కాపాడుతూ పారదర్శక పాలన అందించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమైతే ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో ఎస్ఐఆర్ ఓటర్ నమోదు ప్రక్రియ పై అవగాహన శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి/ మొగుళ్లపల్లి మీడియా టుడే జూన్ 8**




మొగుల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొగుల్లపల్లి మండలంలో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర విద్యుత్ సంబంధిత సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అలాగే ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యాల వంటి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సాదా బైనామా భూములకు చట్టబద్ధ హక్కులు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మండల అధికారులు,గ్రామప్రజలు, రైతులు సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణికి 146 ఫిర్యాదులు



**నిజామాబాదు జూన్ 8 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 146 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్ అందజేత

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు కృతజ్ఞతలు

**తెలియజేసిన దివ్యాంగులు**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08**
: పలువురు దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పందించి.. సమస్యకు పరిష్కారం చూపారు.ముస్తాబాద్ మండలం గూడెంకు చెందిన చింతకింది లస్మయ్య, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన ముద్రకోల దీన దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తక్షణమే స్పందించి చింతకింది లస్మయ్య కు మాన్యువల్ ట్రై సైకిల్, ముద్రకోల దీనకు వీల్ చైర్ అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ను ఆదేశించారు. వారికి వెంటనే మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి అందజేశారు తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో స్పందించి మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఘనంగా గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలు

## నిర్వహించిన యాదవ సోదరులు



**చిలుకూరు :-జూన్ 8(మీడియా టుడే )**
గంగమ్మ జాతర సందర్భంగా చేన్నారి గూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా జల బిందెలతో యాదవుల నృత్యాలతో డీజే సంబరాలతో పెద్దగొల్ల పుట్టపాక నాగరాజు సమక్షంలో యాదవుల పెద్దల నిర్ణయం మేరకు ఈ రోజున గంగమ్మ జాతర కన్నుల పండగ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామంలో ఉన్నటువంటి యాదవ పెద్దలు మహిళలు యువకులు ఇతర భక్తులు హాజరై అమ్మవారి కొలువుదీరిన స్థానాన్ని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఘనంగా వేడుకలు జరిపినారు ప్రజలు రైతులు క్షేమంగా ఉండాలని వ్యవసాయ పంటలు అత్యధికంగా పండాలని కరువు కాటకాలు రాకుండా ప్రతి రైతు నష్టపోకుండా అందరూ అభివృద్ధి బాటలో నడవాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కార్మిక ఉద్యమ నాయకుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు కన్నుమూత

**- ముక్కుసూటితనం, ప్రశ్నించే తత్వం కలిగిన నాయకుడు ఇకలేరు**

**ఐఎఫ్‌టియు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్.**

**-కార్మిక లోకంలో విషాదం.. పలువురి సంతాపం.**



మణుగూరు ,జూన్ 08( మీడియా టుడే):
ఐఎఫ్‌టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, కార్మిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ మిడిదొడ్ల నాగేశ్వరరావు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణ వార్త కార్మిక లోకంలో తీవ్ర విషాదాన్ని నింపింది.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, మణుగూరు మండలం బాయి కూనవరం గ్రామంలోని తన నివాసంలో ఉండగా నాగేశ్వరరావుకు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయి ఆయన కన్నుమూశారు.సోమవారం సాయంత్రం ఐఎఫ్‌టియు మణుగూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ, నాగేశ్వరరావు మణుగూరు ప్రాంతంలో మోటార్, సింగరేణి కాంట్రాక్ట్, ఓబీ కార్మికులు, సింగరేణి భూ నిర్వాసితుల హక్కుల కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు.విప్లవ రాజకీయాల పట్ల అచంచల విశ్వాసం కలిగిన నాయకుడిగా, కార్మిక ఉద్యమాలకు అంకితభావంతో పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల 18 రోజుల సమ్మెలో నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు."ముక్కుసూటితనం, ప్రశ్నించే తత్వం నాగేశ్వరరావు సొంతం. ఆయన లేని లోటు మణుగూరు ప్రాంతానికే కాకుండా కార్మిక లోకానికి తీర్చలేనిది" అని మంగీలాల్ అన్నారు.నాగేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించేందుకు పెద్ద సంఖ్యలో కార్మికులు, బంధుమిత్రులు తరలివచ్చి నివాళులర్పించారు. "జోహార్ నాగేశ్వరరావు" అంటూ నినాదాలు చేస్తూ కన్నీటి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏ. మంగీలాల్, కె. గురుమూర్తి, కె. రవి, బి. శంకర్, కె. వీర్రాజు, కె. నాగేశ్వరరావు, కె. వెంకటనారాయణ, జి. శ్రీనివాసరావు, జి. నాగేశ్వరరావు, ఎం. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

## జిల్లా కలెక్టర్‌కు టిడబ్ల్యూజేఎఫ్ వినతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 8 2026:**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఆదేశాల మేరకు సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పెరుగుతున్న విద్యా ఖర్చుల నేపథ్యంలో జర్నలిస్టుల పిల్లల ఉన్నత విద్య భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, వారి పిల్లల విద్యకు ప్రత్యేక రాయితీలు కల్పించడం ద్వారా మరింత భరోసా కలిగించవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వృత్తి విద్యా సంస్థల్లో ఫీజులు భారీగా పెరిగిన కారణంగా మధ్యతరగతి, తక్కువ ఆదాయం కలిగిన జర్నలిస్టు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నారని, అలాంటి కుటుంబాలకు విద్యాపరమైన ప్రోత్సాహకాలు అందించడం సమాజం పట్ల ప్రభుత్వం చూపే గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో కనీసం 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని, అలాగే ఉన్నత విద్య, సాంకేతిక విద్య, వృత్తి విద్యా కోర్సుల్లో ప్రత్యేక కోటా మరియు స్కాలర్‌షిప్‌లు అమలు చేయాలని కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఈ డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని కోరారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరం సేవలందిస్తు న్నారని, అలాంటి కుటుంబాలకు విద్యా రంగంలో రాయితీలు కల్పించడం ద్వారా వారి సేవలను ప్రభుత్వం గుర్తించినట్టవుతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక విద్యా సహాయ పథకాలు రూపొందించి అమలు చేయాలని కూడా కోరారు. ఈ సందర్భంగా సమర్పించిన వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సమస్యను పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జి మడ్డి వేణుగోపాల్ గౌడ్, దూడ సందీప్, వలస మణిరాజ్, ప్రవీణ్, సతీష్, రాజేష్, ప్రభాకర్, అమీన్, సుధీర్, రాజశేఖర్, జిల్లా, మండల నాయకులు, వర్కింగ్ జర్నలిస్టులు, పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 8)**
గద్వాల జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జవహర్ నెట్టెంపాడు,నల్ల సోమనాద్రి గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై జిల్లా కలెక్టర్ సోమవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల వారీగా సంబంధిత గ్రామాల పరిధిలో రైతుల నుంచి చేయాల్సిన భూసేకరణ గురించి కలెక్టర్ క్షుణ్ణంగా మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూసేకరణ విషయంలో జోగులాంబ గద్వాల జిల్లా వెనుకబడిందని ఇటీవల జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. ఆయా మండలాల రెవిన్యూ అధికారులు సర్వే, ఇరిగేషన్ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక టీమ్ లుగా ఏర్పడి భూసేకరణ చేపట్టాలన్నారు.భూ సేకరణ అవార్డు పాస్ చేసి పంపిన వెంటనే ప్రభుత్వం రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, సర్వే ఏడి నూకరాజు, ఇరిగేషన్ ఈఈలు సంజీవ్ ప్రసాద్, శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, వివిధ మండలాల తహసిల్దార్లు, నీటి పారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు పోలీసుల చేత గంజాయి విక్రేత అరెస్ట్

## 325 గ్రాముల గంజాయి స్వాధీనం - ఇద్దరు మొబైల్ ఫోన్లు సీజ్



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా జూన్ 08)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం లో గంజాయి నిర్మూలన చర్యలను కట్టుదిట్టం చేస్తున్న గూడూరు పోలీసులు మరో విజయాన్ని నమోదు చేశారు. గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నిర్వహించిన పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద నుంచి 325 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేయబడిన నిందితుడు బండి శ్రావణ్ కుమార్ (23), మహబూబాబాద్ మండలం రంగశాయిపేట గ్రామానికి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. విచారణలో అతను గంజాయిని కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకెట్లుగా విభజించి విక్రయిస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మార్కెట్ విలువ సుమారు రూ.16,200గా అంచనా వేయబడింది.ఈ ఘటనపై నిందితుడిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు పోలీసులు హెచ్చరించారు.

# గ్రామాల్లో లోపించిన పారిశుధ్యం

**మహబూబ్‌నగర్. జూన్08(మీడియా టుడే):-**



మహబూబ్‌నగర్ జిల్లాగండేడ్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో డ్రైనేజీ లేక రోడ్డుపైన మురుగునీరు ఏరులై పారుతుంది. దాంతోపాటు దుర్గంధం, దుర్వాసన, ఈగలకు, దోమలకు నిలయంగా మారాయి. పర్యవేక్షించవలసిన అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ ప్రజలు నానా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఎదుర్కొంటుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు అనునిత్యం రద్దీగా తిరిగే ప్రాంతంలో చూసి చూడనట్టు వ్యవహరిస్తూ ప్రజలను రోగాల బారిన పడే విధంగా ప్రేరేపించే విధంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మండల,జిల్లా స్థాయి అధికారులు స్పందించి తక్షణమే మురుగు కాల్వల నిర్మాణం చేసి. బీచి పౌడర్ తో పిచ్చికారి చేయాలి అని అధికారులకు తెలిపారు. లేనిపక్షంలో సమస్య తీవ్రమవుతుందని గ్రామస్తులు తెలిపారు.

# టీపీసీసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్‌గా పోలమోని రామకృష్ణ యాదవ్ నియామకం

**యాచారం, జూన్ 8(మీడియా టుడే)**



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల ప్రకారం టీపీసీసీ అధికార ప్రతినిధుల ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ప్రక్రియ కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్‌గా యాచారం మండలం అయ్యవారిగూడ గ్రామానికి చెందిన పోలమోని రామకృష్ణ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. తన నియామకానికి ప్రత్యేకంగా కృషి చేసిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లులకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం

**స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి**

**అఖిలభారత ఐక్య రైతు సంఘం(AIUKS)**

**రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బి దేవారం**



**నిజామాబాదు జూన్8 (మీడియా టుడే ప్రతినిధి):**
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జాతీయ మహాసభ పిలుపుమేరకు నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అఖిలభారత ఐక్య వైద్య సంఘం (ఏఐయుకేఎస్)రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్, కార్యదర్శి బి దేవారం మాట్లాడుతూ కేంద్రం లోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవసాయ రంగం పై కత్తి కట్టి పని చేస్తున్నారన్నారు. కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉపసంఘం ( సిసిఈపి) 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ( యంఎసిపి) 2026-27 సం.లనకు పెంచడానికి నిర్ణయం తీసుకుంది. 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి రాకపూర్వం స్వామినాథన్ కమిటీ సిఫారసులను అనుసరించి సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల ప్రాతిపదికన కనీస మద్దతు ధరలను నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది. కానీ ఏనాడు ఆ ఊసుకే పోలేదు. దేశ రైతాంగం యావత్తు రోడ్డుపైకెక్కి ఆందోళనకు పూనుకున్నా ప్రభుత్వం మౌనం వహిస్తూ వస్తున్నది. విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుమందులు, కూలీల వేతనాలు, డీజిల్, విద్యుత్తు, సాగునీరు మొదలైన ఉత్పత్తి కారకాల ధరలు ఆకాశానికి అంటుతున్నా వీటిని పరిగణలోకి తీసుకోకుండా యంఎస్పి ఎ2ంఎఫ్ఎల్ ప్రకారం నిర్ణయించారు. ఇది సాధారణంగా సి2 కంటే సుమారు 30% తక్కువ. అయినా ప్రభుత్వం తనను తాను సమర్థించుకోవడం సిగ్గుచేటు.రైతులకు లాభదాయక ధరలు ఇస్తున్నట్టుగా వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్ వాదిస్తోంది. ఉత్పత్తి ఖర్చులు సంవత్సరానికి సంవత్సరం పెరిగిపోతున్నాయి. దానితో ప్రభుత్వం ప్రకటించే ఎం ఎస్ పి కి రైతులు పెట్టిన పెట్టుబడులకు ఏమాత్రం పొసగడం లేదు. తీరా పండించిన పంటను మార్కెట్లకు తీసుకెళ్తే ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరలకే మధ్య దళారీలకు రైతులు బలవంతాన అమ్ముకోవాల్సి వస్తున్నది. ప్రభుత్వం వరి మొక్కజొన్న పత్తి కంది లాంటి పంటలకు ఏ సీజన్లో కూడా కొనుగోలు కేంద్రాలను సకాలంలో తెరిచింది లేదు. రైతులు యంఎస్పి కంటే తక్కువ ధరకు కమిషన్ ఏజెంట్లకు అమ్ముకొని నష్టపోతున్నా పట్టించుకున్న పాపాన పోరు. రైతులు ప్రతి సీజన్లో ఆందోళనకు దిగితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కొనుగోలు కేంద్రాలు తెరుస్తున్నాయి. ఇది వాస్తవం కాదా? ఇప్పటికైనా రైతు సమస్యలు పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో అఖిలభారత ఐక్య వైద్య సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా అధ్యక్షులు ఎస్ సురేష్, ప్రధాన కార్యదర్శి బి బాబన్న లు మాట్లాడగా, ఉపాధ్యక్షులు యు. రాజన్న, ఏపి గంగారాం, సహాయ కార్యదర్శులు ఆర్ దామోదర్, బి కిషన్, నాయకులు ఏ సాయిలు, ఇ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సఖి కేంద్రంలో విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**సిబ్బంది నిబద్ధతతో పని చేయకుంటే కఠిన చర్యలు**

**సఖి కేంద్రం సేవలపై పెద్ద ఎత్తున ప్రచారం అవసరం - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 8)**
గద్వాల జిల్లా కేంద్రం లోని సఖి కేంద్రంలో పనిచేసే సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించాలని, నిబద్ధతతో పనిచేయకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని సఖి కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటీ, స్టోర్, సర్వైవర్, కిచెన్, తదితర విభాగాలను తిరిగి పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు ఇతర రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రంలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పనిచేస్తున్నప్పటికీ ఇటీవల సంరక్షించబడ్డ ఓ మహిళ అదృశ్యం కావడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పనిచేయకపోతే లాభమేమిటని ప్రశ్నించారు. గత రెండేళ్లలో కేంద్రంకు వచ్చిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హింసకు గురై, ఇతర సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఇతరాత్ర సమస్యలతో వేదనకు గురైన బాలికలను సంరక్షించేందుకు, కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రంలో ఎంతో బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని మండిపడ్డారు. పోలీసు శాఖ నుంచి రిఫర్ చేసిన కేసులే ఇక్కడికి ఎక్కువగా వస్తున్నాయని, సఖి తరపున సంరక్షించబడుతున్న కేసులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు చాలా తక్కువ మంది హాజరయ్యారని, పెద్ద ఎత్తున, ఎక్కువ మందికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల్లో సఖి సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోకుంటే నిర్లక్ష్యంగా ఉండే వారిని ఉద్యోగంలో నుంచి తొలగించి, అర్హులైన ఇతరులను తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం సఖి కేంద్రం పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అక్కడ పొదలు, ఇతర వ్యర్థాలు ఉండడాన్ని గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు రక్షణ, ఆశ్రయం కల్పించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని, అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# నిజామాబాద్ అర్బన్ బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ

**నిజామాబాదు జూన్8(మీడియా టుడే ప్రతినిధి):**
ఈరోజు నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయం నందు నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ విలేకరుల సమావేశం నిర్వహిశీచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటరు జాబితా సర్వేనెంబర్ ప్రతి బూత్ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమ ఆధీనంలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ సర్వే కొనసాగుతుందని దానిని అడ్డుకోవడానికి మనకు అనుకూలమైన ఓటర్లు పోకుండా చూసుకోవడానికి మన పార్టీ తరఫున ప్రతి బూత్ కు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించడం జరిగిందని, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గానికి బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడానికి శిక్షకులను నియమించారని, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి కొనగల మహేష్ నియమించడం జరిగిందని అన్నారు. ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు అమ్మ వెంచర్ లోని ఎస్ ఆర్ కే ఫంక్షన్ హాల్ నందు నిజామాబాద్ అర్బన్ బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మధ్యాహ్నం భోజనం అక్కడే ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రతి ఒక్క యూత్ లెవెల్ ఏజెంట్ తప్పనిసరిగా రావాలని బొబ్బిలి రామకృష్ణ అన్నారు. సర్వే పేరుతో ఓటర్లను తొలగిస్తే అది రాబోయే ఎన్నికల్లో మనకి నష్టం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు శిక్షణ శిబిరానికి వచ్చి అక్కడ పెద్దలు సూచించే సలహాలు సూచనలు విని సర్వేను



పెట్టి లోపాలు జరగకుండా నిగాపెట్టే విధంగా ఉపయోగపడుతుందని బొబ్బిలి రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి నిజామాబాద్ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు అంతా రెడ్డి విజయ పాల్ రెడ్డి సయ్యద్ సలీం కోశాధికారి సకినాల శివప్రసాద్,అధికార ప్రతినిధి మహమ్మద్ జియా,కో ఆప్షన్ మెంబర్ నరేంద్ర సింగ్, డిసిసి కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శులు జిల్లెల రమేష్,బాత్నతే శంకర్, అవిన్ ధర్మారం, అర్షద్ పాషా,కార్యదర్శులు రాజు,స్వప్న, మీనా శర్మ సంతోష్,రాజు, ప్రవీణ్,సంతోష్, ఎక్జిక్యూటివ్ సభ్యులు సన్నీ గౌడ్, బసవ సాయి, రాజ్ గగన్,ఇమ్రాన్ ఖాన్ , తదితరులు పాల్గొన్నారు .

# నాలాపై వంతెన నిర్మించాలని జోనల్ కమిషనర్ కు వినతి



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం : జూన్ 08**
ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని హరితపురి, విజయపురి కాలనీల మధ్య ప్రవహిస్తున్న కాల్వపై వంతెన నిర్మించాలని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఈ కాలనీల మధ్య ప్రవహిస్తున్న కాలువపై సరైన వంతెన లేకపోవడం వల్ల నాగారం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ కు వివరించామన్నారు. 2020 సంవత్సరంలో ప్రజల సౌకర్యార్థం నాగారం మున్సిపల్ కౌన్సిల్ కాలువపై ఒక వంతెనను నిర్మించిందని భారీ వర్షాలు, వరదల కారణంగా ఆ వంతెన కూలిపోయిందన్నారు. అప్పటి నుండి ఉపయోగం లేకుండా మారిందని, ఈ మార్గం ద్వారా నాగారం, దమ్మాయిగూడ తో పాటు అనేక ఇతర పరిసర కాలనీల నివాసితులకు ఒక ప్రధాన కనెక్టివిటీ మార్గం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేలాది మంది ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తమ దైనందిన రవాణా అవసరాల కోసం ఈ మార్గంపైనే ఆధారపడి ఉన్నారన్నారు. వంతెన లేకపోవడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగడంతో పాటు తీవ్రమైన భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ కాల్వ పై వంతెనను నిర్మించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశామన్నారు. అంతే కాకుండా, నాగారం అన్నరాయన్ చెరువు నుండి చెర్లపల్లి చెరువు వరకు నల్లా వెంబడి రక్షణ గోడలు నిర్మించాలని, ప్రస్తుతం ఈ నాలాలో మురుగునీరు ప్రవహించడంతో సరైన పక్క గోడలు లేకపోవడం వల్ల సమీప నివాసితులు, పాదచారులు, వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రక్షణ కూడా నిర్మించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**విద్యా శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టాలి, విద్యా శాఖ మంత్రి లేని తెలంగాణ రాష్ట్రం**

**ఏఐఎస్ఎఫ్ రాజన్న జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08 :**
సోమవారం రోజు జిల్లా కేంద్రంలోని కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఏ ఐ ఎస్ ఎఫ్ , జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ...ఈ నెల 15న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం అర్ టీ ఈ (=ఆు)ను అనేక ప్రైవేట్ పాఠశాలలు ఉల్లంఘిస్తూ, విద్యాసంస్థలుగా కాకుండా వ్యాపార కేంద్రాలుగా మారాయని విమర్శించారు. విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెచ్చి, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు.అలాగే సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రతి ఒక్క ప్రైవేట్ స్కూల్లో 25% ఉచిత నిర్బంధ విద్య అందజేయాలని చట్టంలో ఉన్నజిల్లాలో ఏ ఒక్క పాఠశాల కూడా అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల



భద్రత దృష్ట్యా పాఠశాల బస్సులకు అవసరమైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టి, విద్యార్థుల హక్కులను కాపాడాలని, విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మలుచుకొని వ్యవహరిస్తున్నారన్నారు. కనీస వసతులు కల్పించకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి తరఫున విజ్ఞప్తి చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. లేని పక్షంలో విద్యార్థుల సమస్యల పై ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, బండారి చందు నాయకులు ఏనుగుల అరవింద్, సురేందర్, విష్ణు, అఖిల్, మహేష్ పాల్గొన్నారు

## తెలుగు సాహిత్యానికి మాదాసు లక్ష్మణ్ అందించిన సేవలను గుర్తిస్తూ పురస్కారం

**కవి మాదాసు లక్ష్మీనారాయణకు విశిష్ట సాహిత్య సేవా పురస్కారం**



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్ 8**

చైతన్య సారస్వత పరిషత్తు, శ్రీ శ్రీ కళా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6, 7 తేదీల్లో నిర్వహించిన ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, రాజమండ్రిలో జరిగిన కార్యక్రమంలో గణపురం మండల కేంద్రానికి చెందిన కవి మాదాసు లక్ష్మీనారాయణ కు విశిష్ట సాహిత్య సేవా పురస్కారం ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, పూర్వ ఎమ్మెల్సీ కె.వి.వి. సత్యనారాయణ రాజు, శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం చేతుల మీదుగా అందజేశారు. తెలుగు సాహిత్యానికి మాదాసు లక్ష్మీనారాయణ అందించిన సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారం అందజేయడం విశేషం. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు, ప్రముఖులు ఆయనను అభినందించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**రాయికల్-మీడియా టుడే-జూన్ 8:**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి ప్రజలకు సూచించారు. రాయికల్ పట్టణంలోని 9వ వార్డులో సోమవారం వార్డు సభ నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి నాగరాజు మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని... మురికి కాలువల్లో ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు వంటి వ్యర్థాలను వేయకుండా చెత్త బండికి అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. లో వోల్టేజ్ సమస్యను సభ దృష్టికి తీసుకెళ్లగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటి, విద్యుత్ శాఖ ఏఈ నవీన్, వార్డు ఆఫీసర్ సుష్మ, ఆర్పీ శ్యామల, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

**యాచారం,జూన్8(మీడియా టుడే)**



అధికారుల నిర్లక్ష్యంతో విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపల్లి చెందిన రైతులు కుమ్మరి వెంకటయ్యకు చెందిన పాడి గేదెలు మేతకు కోసం సోమవారం గ్రామ శివారుకు వెళ్లాయి. గేదెలు మేత మేస్తూ స్తంభానికి అంటుగట్టున్న తీగ తెగి పడి ఉన్న విద్యుత్ వైర్లకు తాగి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామంలో గతంలో కూడా ఒక వ్యక్తి, గేదలు మరణించాయి. అయినా కానీ అధికారులకు విద్యుత్ వైర్లును సరిచేయ కుండా. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నపించిన పట్టించుకోనందున గేదెల మృతిచెందాయని బాధిత రైతులు వెంకటయ్య,1వ వార్డ్ నెంబర్ తలారి సత్యనారాయణ ఆరోపించారు. ఒక్కో గేదె విలువ వేలలో ఉంటుందని కాబట్టి ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సరిచేయాలని సత్యనారాయణ విద్యుత్ అధికారులను కోరారు.

## పెద్దమారూర్ గ్రామసభ లో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ తహాశీల్దార్. ఎస్సై,రామన్ గౌడ్,



**మీడియా టుడే న్యూస్ జూన్ 8**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో సర్పంచ్ కేత పాగ జయమ్మ ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సభకుముఖ్యఅతిథిగా హాజరైన స్పెషల్ ఆఫీసర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్యల పరిష్కారం, డ్రైనేజీల పూడికతీత పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. బడిఈడు పిల్లలందరినీ తప్పనిసరిగా బడికి పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, గ్రామంలో పచ్చదనం పెంచేందుకు మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పెషల్ ఆఫీసర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన కార్పొరేటర్లు**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత మరియు మౌలిక వసతుల కల్పన గురించి స్థానిక బిజెపి కార్పొరేటర్లు సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో పెద్ద సంఖ్యలో చెట్లు ఎండిపోయి ఉన్నందున వర్షాలు కురిసి నప్పుడు, ఈదురు గాలులు వచ్చే అవకాశం ఉన్నందున ఎండిన చెట్లు విరిగిపడి పోయే ప్రమాదం పొంచి ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ చెట్లు ప్రమాదానికి కారణం కాకముందే గుర్తించి , సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకొని ఎండిన చెట్లు తొలగించాలని కోరారు. అలాగే మధ్యాహ్న భోజన వంట గదులు శిథిలావస్థకు చేరినందున మరియు కొన్ని చోట్ల సరైన వంట గదులు లేక విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు . కొన్ని పాఠశాలలకు సరైన ప్రహరీ గోడలు లేకపోవడం వల్ల అసాంఘిక శక్తులు , జంతువులు పాఠశాలలోకి వచ్చే ప్రమాదం ఉన్నందున విద్యార్థుల భద్రతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అలాగే త్రాగునీరు , మరుగుదొడ్ల నిర్వహణ , విద్యుద్దీకరణ మరియు పాడైపోయిన తరగతి గదుల మరమ్మతులు తక్షణమే చేపట్టాల్సి ఉందన్నారు . కావున జిల్లా కలెక్టర్ స్పందించి ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యాశాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని , పాఠశాలలు పునః ప్రారంభమయ్యే లోపు ఎండిన చెట్లను తొలగించి వంట గదులు మరియు ప్రహరీ గోడల మరమ్మత్తులు పూర్తిచేసి విద్యార్థులకు సురక్షిత వాతావరణంలో చదువు కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకొని తగిన మౌలిక వసతులు కల్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో 49 వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ , 48 వ డివిజన్ కార్పొరేటర్ కర్రె పద్మ అనిల్ , 36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్, 22 వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## దరిపల్లి అనంత రాములు కళాశాలలో ఎన్ సి సీ విద్యార్థులకు 'బి' సర్టిఫికెట్ల ప్రదానం

**శ్రీరంగం వరుణ్ త్రిలోక్ విద్యార్థికి జేయూఓ (జె యు ఓ ) ర్యాంక్ ప్రదానోత్సవం**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లాలోని దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్ । ఇంజనీరింగ్ । యం.బి.ఎ) (డేర్ కాలేజ్) లో ఎన్సీసీ విద్యార్థులకు 'బి' సర్టిఫికెట్ల ప్రదానోత్సవం మరియు వరుణ్ త్రిలోక్ విద్యార్థికి జూనియర్ అండర్ ఆఫీసర్ (జె యు ఓ ) ర్యాంక్ ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్సీసీ శిక్షణను 2024-25 మరియు 2025-26 లలో జాయిన్ అయి విజయవంతంగా పూర్తి చేసిన జూనియర్ మరియు సీనియర్ విద్యార్థిని విద్యార్థులు శ్రీరంగం వరుణ్ త్రిలోక్ (డిప్లొమా మైనింగ్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), దేవనూరి సుమంత్(డిప్లొమా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), జూలూరి సౌమ్య (డిప్లొమా కంప్యూటర్స్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), పెద్దొజు స్పందన (డిప్లొమా కంప్యూటర్స్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్), షేక్ హీనా హర్షద్ (డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్) మరియు దాసరి రమ్య (డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్) లకు 'బి' సర్టిఫికెట్లను అందజేయగా, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ మరియు ప్రతిభ కనబరిచిన శ్రీరంగం వరుణ్ త్రిలోక్ ఫైనల్ ఇయర్ మైనింగ్ విద్యార్థికి జూనియర్ అండర్ ఆఫీసర్ (జె యు ఓ ) ర్యాంక్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు



కళాశాల ప్రిన్సిపల్ డా॥ దరిపల్లి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినం దించారు. ఆయన మాట్లాడుతూ ఎన్సీసీ విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవాభావం మరియు క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులను మరియు జేఎయూఓ ర్యాంక్ పొందిన విద్యార్థిని కళాశాల యాజమాన్యం అభినందించి వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి కేర్ టేకర్ ఆఫీసర్ మహేశ్వరం చిరంజీవి, ఇతర అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో బాధితుల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్

**ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు**

**- బాధితులకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ కట్టుబడి ఉంది**



**వికారాబాద్ మీడియా టుడే జూన్ 8:-**

వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల ఫిర్యాదులను నేరుగా స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకుని తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి చట్టపరంగా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు మరియు ఇతర బాధిత వర్గాలకు సంబంధించిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి వారి భద్రత, హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రతి కేసును నిరంతరం పర్యవేక్షిస్తామని, అవసరమైతే బాధితులు నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా తెలిపారు.

## కబ్జాల నుండి అడవిని కాపాడాలని రావుట్ల గ్రామస్తుల ధర్నా

**నిజామాబాద్ 8(మీడియా టుడే) :**

కబ్జాల నుండి అడవిని కాపాడాలని రావుట్ల గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. దాదాపు మూడు గంటల పాటు కలెక్టరేట్ గేటు ముందు బఠాయించిన గ్రామస్తులు. అటవీ భూములను కబ్జాల నుండి రక్షించాలని కోరుతూ సిరికొండ మండలం రావుట్ల గ్రామస్తుల కలెక్టరేట్ ముందు సోమవారం రోజు తరలివచ్చి ఆందోళన చేపట్టారు అటవీ భూములు కబ్జా విషయంలో అధికారులు పట్టించుకోవడంలేదని కలెక్టర్ వచ్చి హామీ ఇచ్చేంత వరకు కదిలేది లేదని మండుటెండలు కూడా లెక్కచేయకుండా ధర్నా చేయడం జరిగింది. స్థానిక పోలీసులు ఏసీపీ ,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వచ్చి గ్రామస్తులతో చర్చించి విషయం తెలుసుకున్నారు. మూడు గంటల పాటు ధర్నా కొనసాగింది. మొదట ఏసీబీ ప్రకాష్ గ్రామస్తుల వద్దకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన వినని గ్రామస్తులు అనంతరం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ నేరుగా వచ్చి గ్రామస్తుల సమస్యలను విని సమస్యను పరిశీలించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అయినా కలెక్టర్ వచ్చేంతవరకు కదిలేదిలేదని బైఠాయించారు. డి ఎఫ్



ఓ సిద్దార్థ వచ్చి అడవులను అక్రమ దారుల నుండి అడ్డుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. డీఎఫ్ఓ హామీతో గ్రామస్తులు ధర్నాను విరమించారు. అటవీ అధికారులకు పలుమార్లు తెలియచేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలియజేశారు. అడవులను కాపాడే బాధ్యత అటవీ అధికారులని భూ కబ్జాదారుల నుండి అడవులను కాపాడాలని ఇప్పటికైనా స్పందించకపోతే భారీ ఎత్తున ధర్నా చేస్తారని గ్రామస్తులు తెలియజేశారు.

## మొండిగౌరెల్లి గ్రామసభలో భూ నిర్వాసితుల వినతి

**యాచారం, జూన్ 8(మీడియా టుడే)**

మండల పరిధిలోనీ మొండిగౌరెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా యాచారం తహసీల్దార్ అయ్యప్ప, ముఖ్య అతిథిగా సీఐ నందీశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు అలర్ట్‌గా ఉండాలని, గ్రామంలోని తాగునీరు, పారిశుధ్య సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలోని సర్వే నెంబర్లు 19, 68, 127 లలో ప్రభుత్వం సేకరిస్తున్న దాదాపు 660 ఎకరాల పైగా భూములకు సంబంధించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో మార్కెట్ విలువ ?5 లక్షల 63 వేలు ఉన్నప్పుడు.. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీవో, తహసీల్దార్ సమక్షంలో ఎకరాకు ?30 లక్షలు, ఒక



ప్లాటుతో పాటు అదనంగా మరో ప్లాటు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం మార్కెట్ విలువ దాదాపు 11 లక్షల 20 వేలకు పెరిగినందున, నిర్వాసితులకు ఎకరాకు 60 లక్షల పరిహారంతో పాటు ఒక ప్లాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై తహసీల్దార్ అయ్యప్ప స్పందిస్తూ, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఖచ్చితంగా న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. సీఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా, బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎల్లప్పుడూ వారి ప్రవర్తనపై ఒక కన్నేసి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు, వివిధ విభాగాల అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి ఆకాశ దీపాలు.

**మహబూబ్‌నగర్. జూన్08(మీడియా టుడే):-**



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రము లోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆకాశ దీపాలను ఆర్ భగవంతు రెడ్డి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నాం. అదేవిధంగా మొదటి వార్డు, ఆరవ వార్డులో ఆకాశ దీపాలను ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ కాలనీలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

### సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే జూన్ 8**



గణపురం మేజర్ గ్రామపంచాయతీ కేంద్రంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. సోమవారం హనుమాన్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన పైప్ లైన్ నల్లాలను సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. కాలనీవాసుల సౌకర్యం కోసం నల్లాలను ఏర్పాటు చేయడం జరిగింద ని అన్ని కాలనీలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆవుల కిరణ్ పటేల్ ,వార్డు సభ్యులు గంధం ఓధాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

### -జిల్లా విద్యాధికారి విజయ్ కుమారి

**మహబూబ్‌నగర్. జూన్08(మీడియా టుడే):-**



మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అన్ని మండలాల విద్యాధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.సోమవారం ముఖ్యంగా బడిబాట కార్యక్రమంపై సమీక్షించారు. అందరూ ప్రజా ప్రతినిదులు, అధికారులు, మహిళ గ్రూపులు, ఏఎపిసి,తల్లిదండ్రుల సహకారం తీసుకోని పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్చుకోవాలని అన్నారు.కొత్తగా ప్రీ ప్రైమరీ స్కూల్ లను ఏర్పాటు చేశారు.విద్యాశాఖ లో కొనసాగుతున్న అన్ని కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు.అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, విద్యాశాఖ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏడి అనురాధ,సీఎంఓ సుధాకర్ రెడ్డి, ఎఎంఓ శ్రీనివాస్, జీఈసివో అస్రాఖాద్రీ, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్ ,డిఎస్వో షంషీర్, అన్ని మండలాల విద్యాధికారులు ,డిఈవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో పిర్యాదు

### మెదక్ జిల్లా

**మీడియా టుడే ,జూన్8**

:మెదక్ జిల్లా,అల్లదుర్గం మండలం గడిపెద్దాపూర్ మత్స్యకార సొసైటీకి ఇచ్చిన హైకోర్టు ఆదేశాలను దిక్కరించిన మెదక్ జిల్లా మాత్స్యశాఖ ఎడిని అందుకు సహకరించిన ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా వాణీ లో వినతిపత్రం సమర్పించారు.గడ్డి పెద్దాపూర్ సొసైటీలో కన్నాన్పల్లి గ్రామస్తులను సభ్యులుగా చేర్చుకోవాలని ఏడీ మల్లేశంను కొరగా గ్రామంలోని నిరుద్యోగ యువత సభ్యులుగా చేర్చుకోవాలని సోసైటీ తిర్మాణం చేసిందని తెలిపారు.సంగారెడ్డి జిల్లా కన్నాన్పల్లి గ్రామంలో 20 శాతం మాత్రమే చెరువు శిఖముండగా అధికారులను తప్పుదోవ పట్టించి ఉన్నతాధికారులను తప్పుగా పట్టిస్తున్నారనీ ఆరోపించారు. హైకోర్టు గడిపెద్దాపూర్ సొసైటీకి అనుకూలంగా తీర్పు ఇచ్చిన మత్స్యశాఖ ఏడి వ్యతిరేకంగా వ్యవహరించి డబ్బులు తీసుకుని తమకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని సొసైటీ సభ్యులు ఆరోపించారు. క్షేత్రస్థాయిలో గడిపెద్దపూర్ సొసైటీ సభ్యులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షులు పుట్టి నారాయణ, నాగయ్య,పురుషోత్తం,అల్లాదుర్గం నియోజకవర్గం జలసాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్‌లో విద్యుత్తు అంతరాయం

**భూపాలపల్లి/ మీడియా టుడే జూన్ 8**



గణపురం మండలం చెల్పూర్ లో మంగళవారం ఉదయం 7:30 గంటల నుండి మధ్యాహ్నం 11:30 గంటల వరకు చెల్పూర్ సబ్‌స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు చెయ్యడం జరుగుతోంది, అట్టి సబ్‌స్టేషన్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, విద్యుత్ ఏ ఈ వెంకటరమణ

# ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టడాన్ని ఖండిస్తూ తక్షణమే దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ -దామెర సత్యం




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 08 :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహంపై నల్లగొండలో కొందరు దుండగులు పెట్రోల్ పోసి నిప్పు అంటించిండాన్ని తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం తీవ్రంగా ఖండించారు. ఇది చాలా బాధాకరం అని ఎన్టీఆర్ ను టార్గెట్ చేసి ఇలా చేయడం, తెలుగుదేశం పార్టీని ముఖాముఖి ఎదుర్కోలేని పిరికిపందల చర్యగా దామెర సత్యం ఆరోపించారు . తక్షణమే ఈ కుట్రకు పాల్పడిన దుండగులను గుర్తించి క్రిమినల్ చర్యలతో పాటు కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని దామెర సత్యం డిమాండ్ చేశారు.సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అంటూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి పెద్ద పీట వేసిన మహనీయులు నందమూరి తారక రామారావు అన్నారు. నందమూరి తారక రామారావు అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత నందమూరి తారక రామారావు కే దక్కుతుందని ఆయన అన్నారు. నల్లగొండలో కొందరు దద్దమ్మల చర్య వలన తెలుగుదేశం పార్టీ భయపడబోదని, చంద్రబాబు నాయుడు, లోకేష్ లను అభివృద్ధిలో ఎదుర్కోలేని పిరికిపందలు, చేతకాని దద్దమ్మలు, చిల్లర దుర్మార్గపు కుట్రలకు పాల్పడడం సిగ్గుచేటని తీవ్రంగా దుయ్యబట్టారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని అలాంటి మహనీయుడి విగ్రహం ధ్వంసం చేయడానికి పూనుకోవడం దురదృష్టకరమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని దామెర సత్యం కోరారు.

# పెదమారూర్ గ్రామంలోవిద్యా వికాసానికి బాటలు వేస్తున్న బడిబాట కార్యక్రమం

### ప్రభుత్వ పాఠశాలల్లో చేరికల పెంపునకు ప్రత్యేక ప్రచారం


**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, జూన్ 8**



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని కొత్త విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలుస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు, నాణ్యమైన బోధనపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రమణమ్మ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అలివేలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, ఆధునిక వసతులు, విశాలమైన ఆటస్థలాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ, సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు, మేధావులు, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి సహకరించాలని వారు కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్, రత్నయ్య, శ్యామల, యాదయ్య, హసీనా, శివలీల, లక్ష్మయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు. బడిబాట ప్రచారానికి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

# సీసీటీఎన్ఎస్ 2.0 , ఈ-సాక్ష్య (e-Sakshya) అమలుపై రాష్ట్ర డీజీపీ వీడియో కాన్ఫరెన్స్




**నిజామాబాదు జూన్8 (మీడియా టుడే ప్రతినిధి):** రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించేందుకు సీసీటీఎన్ఎస్ 2.0 (జఠీఱవ ఖఅఅ జఠీఱఅఱుశ్రీ ుఱఉఎఅఱఅఅు ఛీవశ్రీశీఔఎ ఎ ాఅఫఎఏం), ఈ-సాక్ష్య (వ-ూఎఎజ్ఞఖ్యఎ) అమలుపై రాష్ట్ర పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శ్రీ సి.వి. ఆనంద్, ఐ.పి.ఎస్., వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.సీసీటీఎన్ఎస్ 2.0 ద్వారా నేరాలు , నేరస్థుల సమాచారాన్ని వేగవంతంగా నమోదు చేయడం , దర్యాప్తు ప్రక్రియను డిజిటలైజ్ చేయడం , ప్రజలకు అందించే సేవలను మరింత పారదర్శకంగా , సమర్థవంతంగా మార్చడంపై డీజీపీ దిశానిర్దేశం చేశారు.అలాగే , ఈ-సాక్ష్య వ్యవస్థ ద్వారా నేర సంఘటనలకు సంబంధించిన డిజిటల్ ఆధారాలను సేకరించడం , భద్రపరచడం , కోర్టు విచారణల్లో సమర్పించే విధానాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. సంబంధిత అధికారులను ఈ వ్యవస్థల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండి , క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.పోలీసు వ్యవస్థను ఆధునీకరించడం , దర్యాప్తు నాణ్యతను పెంపొందించడం , ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని డీజీపీ సూచించారు. సమావేశంలో అధికారుల నుంచి అమలు పురోగతిపై వివరాలు తెలుసుకుని , అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో నిజామాబాద్ జిల్లా నుండి అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ , సి.టి.సి ఏసీపీ లు శ్రీ ప్రకాష్ , వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ , మస్తాన్ అలీ , రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , మల్లేష్ , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ అంజయ్య , పి.సి.ఆర్ ఇన్స్పెక్టర్ వీరయ్య , సి. ఐ లు , ఎస్ఐ లు ఐ.టి కోర్ సిబ్బంది, స్టేషన్ రైటర్స్ , స్టేషన్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్, టీజేఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

### పెండింగ్ ఫీజు బకాయిలు రాకపోవడంతో విద్యార్థులకు, యాజమాన్యాలకు తప్పని ఇబ్బందులు

### కోర్సులు పూర్తి అయినప్పటికీ సర్టిఫికెట్లు పొందలేక పోతున్న విద్యార్థులు

**మీడియా టుడే, కామారెడ్డి, జూన్ 8:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ తెలుగునాడు విద్యార్థి సమైక్య (టిఎన్ఎస్ఎఫ్), తెలంగాణ జన సమితి (టీజేఎస్) ఆధ్వర్యంలో సోమవారము ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఫీజు బకాయిలు రాకపోవడంతో వివిధ కోర్సులు పూర్తి అయినప్పటికీ కళాశాలల నుండి వారి యొక్క సర్టిఫికెట్లను పొందలేకపోతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎన్నో సందర్భాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలను విడుదల చేస్తానని తెలియజేయడం జరిగిందని, స్వయంగా నాడు విద్యార్థి సంఘాలు నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగిందని ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదురుకుంటున్నారని వెంటనే ప్రభుత్వం పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసి న్యాయం చేయాలన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి



**రాయికల్-మీడియా టుడే-జూన్ 8:** పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సర్పంచ్ నల్లాల స్వామి సూచించారు. రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సోమవారం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనం నిత్యం భోజనానికి వాడే ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాసులు వాడకం మానేసి ప్రకృతి ద్వారా దొరికే మోదుగ ఆకుల ద్వారా విస్తారాకులు ప్లేట్లుగా తయారు చేసుకొని వాడాలన్నారు. మోదుగ ఆకులు చిగురోచ్చే సమయం లేత ఆకులతో ప్లేట్స్ తయారు చేయండి. వాటిని మార్కెటింగ్ మేము చేయిస్తామని హామీ ఇచ్చారు. విస్తారు ఆకుల ద్వారా ఉపాధి పొందాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఉపాధి కోసం బీడీలు, పొగాకు చుట్టడం ఆరోగ్యానికి హానికరం అని సూచించారు. రైతులు పంట పోలాలలో వ్యర్థాలని కాల్చి వాతావరణం కాలుష్యం చేయద్దని తోటలోనే కలియ దున్ని భూసారం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమ్య, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, ఉపసర్పంచ్ చల్ల మహేష్, వార్డు సభ్యులు ఆకుల నర్సారెడ్డి, జీవరత్నం, జ్యోతి, స్వాతి ఫీల్డ్ అసిస్టెంట్ గాజంగి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణరెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచారశాఖల మంత్రి పొంగులేటి

# పాలేరు నియోజక వర్గంలో 14 క్లస్టర్లలో విజయవంతమైనప్రజా దర్బార్ కార్యక్రమం

## రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు




**నేలకొండపల్లి జూన్ 8 మీడియా టుడే**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలోభాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ.పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో14 క్లస్టర్లనుఏర్పాటుచ ేసిప్రజాదర్బార్కార్యక్రమాల ఁనిర్వహిస్తున్నామన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15 డివిజన్లకు సంబంధించి చివరి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, సుమారు 3,500 దరఖాస్తులకు పైగా వచ్చాయని తెలిపారు. చివరి దరఖాస్తు స్వీకరించే వరకు తాను స్వయంగా ఇక్కడే ఉండి ప్రజల వినతులు స్వీకరిస్తానని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు ఇప్పటి వరకు 66 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, నిర్మాణ పురోగతికి అనుగుణంగా ప్రతి సోమవారం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలిపారు.రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. అనంతరం మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇళ్ల మంజూరు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా ఇప్పటి వరకు 21,536 దరఖాస్తులు అందాయని, అందులో అత్యధికంగా 9,731 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయని తెలిపారు. పెన్షన్ల కోసం సుమారు 4,700 దరఖాస్తులు, భూ సమస్యలకు 4 వేల దరఖాస్తులు, గృహజ్యోతి పథకం కోసం 900 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరగడం వల్లే పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. కొద్ది రోజుల్లో ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజుల్లో పాలేరు నియోజక వర్గ పరిధిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మెన్ నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కె. హరిత

**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్08( మీడియా టుడే):**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన అంబిలపు కౌశిక్ కళ్యాణ్ తనకు దివ్యాంగుల పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ - టి మండలం కొమ్ముగూడ గ్రామానికి చెందిన దుర్గం హోక్టు తమకు చెందిన వ్యవసాయ భూమిని కౌలుకు ఇస్తే కబ్జా చేసుకున్నాడని, తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ కు చెందిన కవిత మండల్ తన భర్త ఎల్ ఐ సి లో భీమా ప్రీమియం తీసుకొని మరణించారని, భీమా డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి చెందిన దేశబోయిన నవీన్ తనకు వస్తున్న ఆసరా పింఛను డబ్బులు బ్యాంకు ద్వారా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన పెరుగు కమలాబాయి తనకు చెందిన భూమిలో అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.



చింతలమానేపల్లి మండలం కర్జెల్లి గ్రామానికి చెందిన గందే శంకరయ్య గతంలో వచ్చిన ఆసరా పింఛన్ 2 నెలల నుండి రావడం లేదని, పింఛన్ పున:రుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం తుంగెడ గ్రామానికి చెందిన డొంగ్రి సంధ్య తన మానశికి దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూర్ మండలం రెబ్బెన గ్రామానికి చెందిన మల్లేష్ తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో భాగంగా గ్రామసభ

## అనంతారంలో ప్రజల సమస్యలు స్వీకరించిన అధికారులు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 8**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు.సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ ప్రజల నుంచి వినతులు,సమస్యలను స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అంశాలతో పాటు గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్,ఎంపీడీవో శశికళ,వ్యవసాయ అధికారి ప్రవీణ్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నిఖిల్,ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్,ఆర్ఐ సంతోష్,ఎంపీఓ శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి మారుతి,జీపీఓ రాజు,వార్డు సభ్యులు,ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ,శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలు,మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# అభివృద్ధికి అడ్డంకులు

**కొత్తగూడ, జూన్ 8**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని కొత్తపల్లి నుండి ఓటాయి క్రాస్ వరకు చేపట్టిన డబల్ రోడ్డు నిర్మాణం దశాబ్ద కాలంగా ఒక తీరని సమస్యగా మారింది. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్య ధోరణి వెరసి, ఈ రోడ్డు ఇప్పుడు ప్రయాణికులకు నిత్యం ప్రాణ సంకటంగా మారింది.రోడ్డు నిర్మాణంలో భాగంగా కంకర పోసి నెలలు గడుస్తున్నా, తారు వేయడం మాత్రం మరిచిపోయినట్లుగా అధికారుల తీరు ఉంది. కంకర అంతా రోడ్డుపై తేలి ఉండటంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు పక్కకు జరగాలంటేనే వాహనాలు జారిపోతున్నాయి. ఫలితంగా వాహనదారులు అదుపుతప్పి కింద పడి కాళ్లు, చేతులు విరగ్గొట్టుకుంటున్న సంఘటనలు నిత్యకృత్యమయ్యాయి. వాహనాల టైర్లు పంక్చర్ కావడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది.ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ తరతరాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఇప్పుడిప్పుడే రోడ్ల మంజూరుతో అభివృద్ధి బాట పడుతుందనుకుంటే, అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఈ రోడ్డు, అటవీ శాఖ అనుమతుల పేరుతో కొంతకాలం ఆగిపోయింది. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని అటవీ శాఖ అనుమతులు వచ్చేలా చేసినా, క్షేత్రస్థాయిలో పని మాత్రం పూర్తి కాకపోవడం గమనార్హం.మంత్రి సీతక్క పలుమార్లు అధికారులను, కాంట్రాక్టర్లను పిలిచి క్లాస్ పీకినా, పనుల్లో ఎటువంటి పురోగతి లేకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్ క్యూ ఐ సేవలు అభినందనీయం

## ఇండియా బిషప్ రమేష్ బాలన్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



**నేలకొండపల్లి :** స్పిరిట్ క్వేస్ట్ ఇంటర్నేషనల్ చేసిన సేవలు అభినందనీయమని ఇండియా బిషప్ రమేష్ బాలన్ అన్నారు. సోమవారం మండల పరిధిలో కొత్తూరులో దహించు అగ్ని కృప ప్రార్థన మందిరం పాస్టర్ బిషప్ వై.సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన వస్త్రాలు, బ్యాగులు, పంపిణీ కార్యక్రమంలో బిషప్ పాల్గొని మాట్లాడారు. ఎన్ క్యూ ఐ సంస్థ పాస్టర్ల క్షేమం కొరకు పనిచేస్తుందని మారుమూల గ్రామాలలో సేవ చేస్తున్న పాస్టర్ల ను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహాన్ని అందించటమే ఎన్ క్యూ ఐ సంస్థ ముఖ్య ఉద్దేశమని అన్నారు. త్వరలో ఈ సంస్థలో పనిచేసే పాస్టర్ల కు సామాజిక, ఆరోగ్య, భద్రతలను కల్పించనున్నట్లు బిషప్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ క్యూ ఐ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్ క్యూ ఐ బిషప్ జేజే సామ్యూల్ సన్, జోనల్ బిషప్ వై సతీష్ రెడ్డి, ఐదు రాష్ట్రాల బిషప్ జి.ప్రకాశం , బిషప్ జే సమూయేలు, బిషప్ జోయల్ రాజ్, వై.లలిత రెడ్డి, ఏలియాజర్ ,జాన్ వెస్లీ ,మోషే, జేమ్స్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డీ ఎం హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన డా. జె. వెంకటి

**మీడియా టుడే, కామారెడ్డి, జూన్ 8:**



కామారెడ్డి డీ ఎం హెచ్ ఓ గా డా. జె. వెంకటి సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# ఈ వి ఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రత చర్యలు

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్08 ( మీడియా టుడే ):**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన భద్రత ద్రాచల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వి ఎం గోదాము వద్ద 24 గంటల పాటు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సి సి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు జమీల్, నాయబ్ తహసిల్దార్ శ్యామ్ లాల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వొచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**మీడియా టుడే,కామారెడ్డి, జూన్ 8:**

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అర్జీదారుల నుండి తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలకు సంబంధించిన మొత్తం 65 దరఖాస్తులను స్వీకరించగా , అర్జీదారులు సమర్పించిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి లో అదనపు కలెక్టర్ ఎన్ వి గిరి, డి ఆర్ ఓ పాండు, జెడ్ పి సి ఈ ఓ చందర్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

# పోషకాహార పంపిణీ

**రాయికల్-మీడియా టుడే-జూన్ 8:**



రాయికల్ మండలం కట్కాపూర్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కలిగించారు. బియ్యము, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతము, బాలామృతం ప్లస్, మురుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనూహ్య, అంగన్వాడి టీచర్లు సంధ్యారాణి, నాగరత్న, రాధా, గర్భవతులు, బాలింతలు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.